# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శనివారం
17.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



మానసాని కృష్ణా రెడ్డి

వాస్తవం డిజిటల్ మీడియా ప్రధాన సంపాదకులు

ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్



చదవండి..చదివించండి

నిఖార్సయిన పత్రిక

9618616110

8074124190


## అక్రమ బెట్టింగ్,జూదంపై కేంద్రం

# ఉక్కుపాదం

## 242 వెబ్‌సైట్లు బ్లాక్

- బెట్టింగ్, జూదాన్ని ప్రమోట్ చేస్తున్న 8 వేల వెబ్‌సైట్లపై చర్యలు
- ఇటీవల రియల్ మనీ గేమింగ్ యాప్‌లపై నిషేధం
- బెట్టింగ్, ఆన్‌లైన్ జూదం కారణంగా యువత పెడదోవ
- కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్న వైనం
- అప్పుల ఊబిలో కూరుకుపోతున్న ఘటనలు
- ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్, 2025 అమలు

**ఢిల్లీ, జనవరి16 :** అక్రమ బెట్టింగ్, ఆన్‌లైన్ జూదంపై కేంద్ర ప్రభుత్వం కఠిన వైఖరి ప్రదర్శిస్తోంది. యువతను మత్తులోకి నెట్టేస్తున్న ఈ అక్రమ కార్యకలాపాలకు చెక్ పెట్టే దిశగా 242 బెట్టింగ్, జూదం వెబ్‌సైట్లను కేంద్ర ప్రభుత్వం బ్లాక్ చేసింది. అంతేకాదు.. ఇప్పటివరకు బెట్టింగ్, జూదాన్ని ప్రమోట్ చేస్తున్న దాదాపు 8 వేల వెబ్‌సైట్లపై చర్యలు తీసుకున్నట్లు కేంద్రం వెల్లడించింది. ఇటీవల రియల్ మనీ గేమింగ్ యాప్‌లపై నిషేధం విధించిన కేంద్రం.. ఇప్పుడు అక్రమ వెబ్‌సైట్లపైనా ప్రత్యేక దృష్టి సారించింది.బెట్టింగ్, ఆన్‌లైన్ జూదం కారణంగా యువత పెడదోవ పడుతున్నట్లు గుర్తించింది. దీనివల్ల కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని, అప్పుల ఊబిలో కూరుకుపోతున్న ఘటనలు పెరుగుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఈ పరిణామాలు సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్న నేపథ్యంలోనే కఠిన చర్యలకు ఉపక్రమించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.గతేడాది అక్టోబర్‌లో కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్ 2025ను తీసుకొచ్చింది. ఈ చట్టం ద్వారా నగదుతో ముడిపడిన ఆన్‌లైన్ గేమింగ్‌పై నిషేధం, రియల్ మనీ గేమ్స్‌కు కఠిన నియంత్రణలు అక్రమ బెట్టింగ్, జూదాన్ని అరికట్టే విధానాలు అమల్లోకి వచ్చాయి.




గతేడాది అక్టోబర్‌లో కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్ 2025ను తీసుకొచ్చింది. ఈ చట్టం ద్వారా నగదుతో ముడిపడిన ఆన్‌లైన్ గేమింగ్‌పై నిషేధం, రియల్ మనీ గేమ్స్‌కు కఠిన నియంత్రణలు అక్రమ బెట్టింగ్, జూదాన్ని అరికట్టే విధానాలు అమల్లోకి వచ్చాయి.

## నేడు,రేపు బెంగాల్‌లో

# మోదీ పర్యటన



**కోల్‌కతా:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు,రేపు తేదీల్లో పశ్చిమ బెంగాల్‌లో పర్యటించనున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు రాజకీయ ర్యాలీల్లోనూ పాల్గొం టారు. ఎన్నికల జాబితా ఎస్ఐఆర్ ప్రక్రియ, టీఎంసీ రాజకీయ కన్సె ల్టెన్సీ ఐ-ప్యాక్‌పై ఇటీవల జరిగిన ఈడీ దాడులతో బెంగాల్‌లో రాజకీయ వాతావరణం వేడెక్కిన నేపథ్యంలో మోదీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకోనుంది. షెడ్యూల్ ప్రకారం.. మైనారిటీల ఆధిపత్యం ఉన్న మాల్డాలో నేడు జరిగే బహిరంగ ర్యాలీలో మోదీ పాల్గొంటారు. సింగూర్‌లో జరిగే మరో ర్యాలీకి కూడా హాజరవుతారు. శనివారం సాయంత్రం మాల్డాకు ప్రధాని చేరుకుంటారని, తొలుత ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని ఆ తర్వాత సమీప గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసే పబ్లిక్ ర్యాలీలో పాల్గొంటారని బీజేపీ రాష్ట్ర నేత ఒకరు తెలిపారు. ఆదివారం నాడు మరలా బెంగాల్ వచ్చి హుగ్లీలోని సింగూర్‌లో ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని, ఆ వెంటనే పబ్లిక్ ర్యాలీకి హాజరవుతారని చెప్పారు.

### ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు..

## సుప్రీంకోర్టును ఆశ్రయించిన టీజీ బీజేపీ



ఢిల్లీ, జనవరి16 : తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసు మరో కీలక దశకు చేరుకుంది. పార్టీ మారిన ఎమ్మె ల్యేల వ్యవహారంపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరుగుతోందని ఆరోపిస్తూ తెలంగాణ బీజేపీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సుప్రీం న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను అమలు చేయలేదని పేర్కొంటూ.. తె లంగాణ శాసనసభ స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను తెలంగాణ బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేశారు. ఈ విషయం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది.

## పోలీసులను ఆశ్రయించిన అనసూయ

ప్రముఖ నటి, టీవీ యాంకర్ అనసూయ భరద్వాజ్ సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించడం సినీ, సోషల్ మీడియా వర్గాల్లో సంచలనంగా మారింది. సోషల్ మీడియా లో తనపై జరుగుతున్న ట్రోలింగ్, వ్యక్తిత్వ హననం, అభ్యంతరకర పోస్టులు చేస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు.

10



## గాదె ఇన్నయ్యకు 48 గంటల బెయిల్



యూపీఏ చట్టం కింద ఎన్ఐఏ అధికారులు అరెస్ట్ చేసిన సామాజిక కార్యకర్త గాదె ఇన్న య్యకు కోర్టు బెయిల్ మం జూరు చేసింది. శుక్రవారం ఆయనకు షరతులతో కూడిన 48 గంటల తాత్కాలిక బెయిల్‌ను కోర్టు మంజూరు చేసింది.

# తిగుల్‌లో పులి సంచారం

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారుల హెచ్చరిక**

**వ్యవసాయ పోలాల వద్దకు ఒంటరిగా వెళ్లవద్దు**



వాస్తవం : జగదేవపూర్

సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామ శివారులోని వ్యవసాయ పోలాల వద్ద పులి సంచరిస్తున్నట్లు ఆనవాళ్లు కనిపించడంతో ప్రజలూ భయాందోళన చెందుతున్నారు. శుక్రవారం కొంతమంది రైతులు ఉదయం తమ పోలాల వద్దకు రైతులు వెళ్లుచుండగా గ్రామ శివారులోని పెద్ద గుండు ప్రాంతంలో పులి పాదాల అడుగులు కనిపించడంతో రైతులు గ్రామస్తులకు సమాచారం అందించారు. గ్రామంలోని ప్రజలు గుంపులు గుంపులుగా వచ్చి పులి తిరిగిన అడుగులను చూసి భయాందోళన గురయ్యారు. గ్రామస్తులు అందించిన సమాచారంతో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మల్లేశంతో పాటు సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి పులి అడుగులను పరిశీలించారు. అనంతరం జిల్లా ఫారెస్ట్ అటవీశాఖ అధికారి పద్మజారాణి సంఘటన స్థలానికి చేరుకొని పాదముద్రలను పరిశీలించారు. అలాగే అంతాయిగూడ గ్రామములో కూడా పాదముద్రలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్తిస్థాయిలో పాదముద్రలు పరిశీలించి పులి లేదా చిరుతపులా అనేది నిర్ధారిస్తామని చెప్పారు. ఇటీవల జిల్లాలోని రాయపోల్, దౌల్తాబాద్ అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచరి స్తున్నట్లు తెలిసిన విషయమే. అలాగే ఇటీవల కుకూనూరు, తోగుట మండలంలో కూడా పులి సంచరించినట్లు తమ దృష్టికి వచ్చిందని ఆ దిశగా మేము చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే జగదేవపూర్ మండలంలో కూడా పాదముద్రలను చూస్తుంటే ఇక్కడ కూడా పులి సంచరిస్తుందని తెలుస్తుందని చెప్పారు . ఏదేమైనాప్పటికీ రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్లేటప్పుడు ఒంటరిగా కాకుండా గుంపులుగా వెళ్లాలని సూచించారు. పశువులను కూడా వ్యవసాయ పొలాల్లో కట్టెయ్యకుండా పశువుల కొట్టంలో కట్టేసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిల్లలను ఒంటరిగా వదలకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అలాగే రైతులు సాగుచేసిన పంటల రక్షణ కోసం విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే వెంటనే తీసివేయాలని సూచించారు. గ్రామాల్లో పశువులపై దాడులు జరిగినట్లయితే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే ఆయా గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో దండోరా వేయించాలని కోరారు. పులి సంచరిస్తున్నట్లు తెలిస్తే వెంటనే రాయ ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పట్టుకోవడానికి చర్యలు తీసుకుంటామని వివరించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ శాఖ అధికారులు వినాయక్, షేకావత్, అర్జున్, స్వామి ఆయా గ్రామాల సర్పంచులు పరమేశ్వర్, రజిత మల్లేశం, రజిత, మాజీ సర్పంచ్ లు సుధాకర్ రెడ్డి, భాను ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీకి 11 అవార్డులు

**క్లబ్ సభ్యులు,దాతల సహకారంతోనే ఈ విజయం**

**అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్**




వాస్తవం : రామగిరి

లయన్స్ ఇంటర్నేషనల్ రీజియన్-8 ఆధ్వర్యంలో బొంతకుంటపల్లి లోని ఫోటో ఫామ్ విజయ ఫంక్షన్ హాల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి హౌస్ట్ క్లబ్‌గా రీజియన్ మీట్ ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి రీజియన్ చైర్‌పర్సన్ లయన్ రేకులపల్లి శశాంక అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సంద్ర సుధీర్ “ఆర్ట్ ఆఫ్ పేరెంటింగు అంశంపై లయన్స్ కుటుంబాలు,పిల్లల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించి,పిల్లలను ఇతరులతో పోల్చకూడదని,విలువలు నేర్పాలని,భోజనం సమయంలో టీవీ చూడకూడదని ,బెడ్‌రూమ్‌లో సెల్‌ఫోన్ వాడకూడదని సూచించారు.అనంతరం జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ 114 సేవా కార్యక్రమాల ద్వారా సుమారు 7,000 మందికి సేవలు అందించి, రీజియన్‌లోని 7 క్లబ్బులలో రెండవ ఉత్తమ క్లబ్‌గా నిలిచి 2వ బెస్ట్ క్లబ్ ఆఫ్ ది రీజియన్ అవార్డు గెలుచుకుంది. క్లబ్ అధ్యక్షుడు లయన్ మేకల మారుతి యాదవ్‌కు ఉత్తమ అధ్యక్షుడు,కార్యదర్శి లయన్ అబ్బు కేశవ రెడ్డికి ఉత్తమ కార్యదర్శి అవార్డులు లభించాయి.క్లబ్‌కు మొత్తం 11 కేటగిరీలలో అవార్డులు లభించాయి.వాటిలో ఉత్తమ అవసర ఆధారిత సేవా కార్యక్రమాలు,ఉత్తమ పర్యావరణ కార్యక్రమాలు,ఉత్తమ ప్రతిష్టా నిర్మాణ కార్యక్రమాలు మొదటి బహుమతులు కాగా,ఉత్తమ విజన్ కార్యక్రమాలు,ఉత్తమ బాల క్యాన్సర్ సేవా కార్యక్రమాలు,ఉత్తమ లయన్స్ క్లబ్, ఉత్తమ క్లబ్ కార్యదర్శి రెండవ బహుమతులు సాధించాయి.అలాగే ఉత్తమ మధుమేహ శిబిరం, యువజన కార్యక్రమాలు,ఉత్తమ క్లబ్ అధ్యక్షుడు,ఉత్తమ ఆకలి నివారణ కార్యక్రమాలు మూడవ బహుమతులను ముఖ్య అధితి మోటివేషనల్ స్పీకర్ సంద్ర సుధీర్ రీజినల్ చైర్మన్ శశాంక,జోనల్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.అనంతరం క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ ఈ విజయానికి ప్రధాన కారణం క్లబ్ సభ్యులు,దాతల సహకారమేనని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల కోసం ముందుండి సేవలందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి, డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి,గుండ శ్రీనివాస్,సభ్యులు మేకల గణేష్,బేరి కుమార్,జంగ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో పేదలకు అన్నదానం

**అన్నదానంతో పాటు వాటర్ బాటిల్స్, స్వీట్లు పంపిణీ**

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



వాస్తవం : వేములవాడ

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1731 వ రోజుగా శుక్రవారం ఆలయం వద్ద 150 మంది పేదలకు, భక్తులకు అన్నదాన కార్యక్రమంలో వాటర్ బాటిల్స్, స్వీట్లు పంపిణీ చేశారు.అన్నదాతలుగా వరంగల్ వాస్తవ్యులు నామోజు దేవమ్మ వర్ధంతి సందర్భంగా వీరి కుమారుడు కోడలు నామోజు జగన్నాథచారి- యాక లక్ష్మి దంపతులు, మనుమడు మనుమరాలు నామోజు కనకచారి -విజయలక్ష్మి దంపతులు, శాశ్వత దాతలుడాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు -స్నేహాలత దంపతులు, ప్రతాప స్వప్న- సంపత్ దంపతులు , నగుబోతు రవీందర్- జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ -సాంబశివు దంపతులు, దేవరాజు -ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ- శరత్ చంద్ర దంపతులు, శిరీష- సాయిచంద్ర దంపతులు, శర్వాణి- రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ల సహాయ సహకారాలతో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు మీయొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు,ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూటైన భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని, ఫోన్ నెంబర్ 92469 39388 కు సంప్రదించాలని, ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్, ట్రస్ట్ సభ్యులు వొడ్యాల వేణు, పాత సంతోష్, ప్రతాప నటరాజు, సగ్గు రాహుల్, పసుల శ్రీధర్, గొట్టం శ్రీనివాస్, నామాల మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలి

### ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



వాస్తవం : గోదావరిఖ ప్రతినిధి

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం గోదావరిఖని సమ్మక్క- సారాలమ్మ జాతర ఏర్పాట్ల పనులను శుక్రవారం అర్జీ 1 జియం లలిత్ కుమార్ తో కలిసి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.అనంతరం సంక్రాంతి పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ క్రైట్ ఎగిరేసి పండుగ సందడి లో పాల్గొన్నారు. అనంతరం నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి తొట్లు ఇలా.. పశువుల దాహార్తి తీరేదెలా ?

### కాలనీ వాసులు ఆవేదన

### సర్పంచి వార్డ్ మెంబర్లు వచ్చిన తీరు మారదా...?



వాస్తవం : మద్నూర్

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్మించిన పశువుల నీటి తొట్టెలు నిరుపయోగంగా మరియు పరిశుద్ధ కర్వ వేస విలో పశువుల దాహార్తి తీర్చేందుకు మండలం లోని పలు గ్రామాల్లో నిర్మించిన నీటి తొట్లు ప్రస్తుతం వృథాగా పడి మరియు మురికినీళ్ల ఉంటున్నాయి. మద్నూర్ 6 వార్డ్ లోని పశువుల నీళ్ల తోటి తదితర చాలా గ్రామాల్లో నీటి సౌకర్యం లేక నిరుపయోగంగా ఉన్నాయి. ఉపాధి హామీ పథకంలో భాగంగా గతంలో మండలంలో 30కి పైగా నీటితొట్లు నిర్మించారు. వీటి నిర్వహణను పంచాయతీలు మరిచి పోవదంతో ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరి చెత్త కుండీ లా దర్శనమిస్తునాయి. కొన్ని చోట్ల ధ్వంసమై ఆనవాళ్లే కనిపించడం లేదు. ప్రస్తుతం వాటిల్లో చుక్క నీరు తో సహా మురికి నీళ్లు కనిపించడం ఉంది లేక మూగజీవాలు అల్లాడుతున్నాయి. వీటి పరిస్థితి ఏంటి కాలనీలో మురికి నీళ్లతో ఉన్న నీటి తొట్టె స్థితిపై నూతన ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గం పట్టించుకోరా దీనిపై సంబంధించిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# జగదేవపూర్‌కు చేరుకున్న జీపు జాత



వాస్తవం : జగదేవపూర్

కార్మిక కర్షక పోరుబాట జీపు జాత జగదేవపూర్ మండల కేంద్రం చేరింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని లేబర్ కోడ్లు, రైతు వ్యతిరేక విత్తన చట్టం, ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి వి బి జీ రాంజీ బిల్లు తెచ్చిందని అన్నారు. దీని ద్వారా పేదలకు ఉపాధి దొరకకుండా పోతుందని అన్నారు. రద్దు చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకట మావో, సిఐటియు నాయకులు రంగారెడ్డి, యాదగిరి రాజు నర్సింలు స్వామి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



వాస్తవం : దౌల్తాబాద్

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన సంగం నవీన్ వాళ్ళ అమ్మ చనిపోయిన విషయం తెలుసుకోని మిల్క్ సెంటర్ చైర్మన్ సీనియర్ నాయకులు సత్తు గారి యాదవ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందిన బాధాకరమన్నారు. కడు పేదరికంతో జీవించి ఖరీదైన వైద్యం చేయించుకోలేక మృతి చెందడం ఎంతో బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. మానవతావాదులు స్పందించి బాదిత కుటుంబానికి ఎవరికి తోచిన విధంగా వారు సహాయం అందించాలని పిలుపునిచ్చారు. నిరుపేదలకు సేవ చేయాలని సంకల్పం తనకు ఎంతో ఉందని. ఇందులో భాగంగానే రాయపోల్ మండల కేంద్రంలో ఎవరికి ఆపద వచ్చిన అండగా ఉండి చేయూతను అందిస్తామని యాదవరెడ్డి పేర్కొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు



వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మండల తహశీల్దార్ బి.హరిప్రసాద్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయపు అధికారులకు, సిబ్బందికి రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించిన తిరుమలగిరి సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి రోడ్డు ప్రమాదాలపై పలు సూచనలు చేస్తూ, కొత్తగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి నటువంటి ఇన్సూరెన్స్, గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి చేర్చి సమాచారం ఇచ్చే వ్యక్తికి 25000 వేల రూపాయల నగదు ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులుగా మీరు కూడా ప్రజలకు అవగాహన కల్పించి భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల నూతన భవనాల నిర్మాణం చేపట్టాలి

### బిజెపి నేత మొలుమూరి శ్రీనివాస్



వాస్తవం : రామగిరి

రాష్ట్ర హోం మంత్రి రామగిరి పోలీస్ స్టేషన్ నిర్మాణానికి శంకు స్థాపన చేసిన భూమి లోనే సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం పూర్తిగా అన్యాయమని బీజేపీ మాజీ ఎంపీటీసీల ఫోరం,పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు.రామగిరి మండలాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్న మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు,ఎంపీ గడ్డం వంశీకృష్ణల తీరును ఆయన తప్పుబట్టారు. రామగిరి మండలంలో 16 గ్రామపంచా యతీలు,సుమారు 50 వేల జనాభా ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క ప్రభుత్వ నూతన భవనం కూడా నిర్మించలేదని పేర్కొన్నారు.మండల కార్యాలయాలు శిథిలావస్థలో ఉండటంతో అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా,ప్రజలకు సరైన సేవలు అందడం లేదన్నారు. మహిళలు,వృద్ధులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు.మండలంలోని గ్రామాలన్నీ సింగరేణి ప్రభావిత గ్రామాలే అయినప్పటికీ,నూతన ప్రభుత్వ భవనాలకు స్థలాలు కేటాయించకుండా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం కార్మిక వాడల క్వార్టర్స్‌లో నివసిస్తున్న కార్మికులకు ఇబ్బందులు కలిగిస్తోందని అన్నారు.సింగరేణి సీఎస్ఆర్ నిధులు,డీఎంఎఫ్టీ నిధులు ఇతర జిల్లాలకు తరలిపోతుండగా,రామగిరి మం డలానికి రావాల్సిన నిధులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సోలార్ ప్లాంట్‌ను నిలిపివేసి,ఆ స్థలాన్ని నూతన ప్రభుత్వ భవనాలకు కేటాయించ చేలా మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు,ఎంపీ గడ్డం వంశీకృష్ణలు అధికారులను ఆదేశించాలని కోరారు.

## ఆపదలో అండగా అఖిల రాజ్ ఫౌండేషన్



వాస్తవం : దౌల్తాబాద్

ఆపదలో ఉన్న కుటుంబాలకు అఖిల రాజ్ ఫౌండేషన్ ఆపన్న హస్తం అందించి నిరుపేద కుటుంబాలకు నీడై తోడుగా నిలుస్తుందని ఫౌండేషన్ మండల అధ్యక్షుడు శేఖర్ అన్నారు. దౌల్తాబాద్ మండలం మల్లేశం పల్లి గ్రామానికి చెందిన పుర్ర కనకయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వారి కుటుంబ పరిస్థితి తెలుసుకున్న అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తౌడ సత్యనారాయణ తమ దాతృత్వం చాటుకున్నారు. ఫౌండేషన్ ద్వారా బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం బాధిత కుటుంబానికి మల్లేశం పల్లి ఉప సర్పంచ్ గణేష్, సీనియర్ నాయకులు జక్కు సత్యనారాయణ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ బాధితుని పిల్లల చదువుల కోసం ఫౌండేషన్ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నరేష్, రమేష్,నవీన్, ఫౌండేషన్ సెక్రటరీ విజయ్, గ్రామస్తులు అశోక్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలను ఆదుకోవడమే శ్రేష్ట ఫౌండేషన్ లక్ష్యం



వాస్తవం : దౌల్తాబాద్

నిరుపేదలను ఆదుకోవడమే శ్రేష్ట ఫౌండేషన్ లక్ష్యం అని ఫౌండేషన్ వ్యవస్థాపకులు సీఈవో కంకణాల ఏప్రాయిం అన్నారు. శుక్రవారం శ్రేష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ పెరమండ్ల నర్సింహులు తో కలిసి శేరిపల్లి బందారం లో నిరుపేద వృద్దులకు దుప్పట్ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరంలో ఉన్న పేదలు,వృద్ధుల సంక్షేమానికి డోనర్స్ సహకారంతో ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు తోడుగా నిలవడమే ఫౌండేషన్ లక్ష్యం అని అన్నారు. చలికాలంలో ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెరమండ్ల రాములు, వార్డు సభ్యులు, శ్రేష్ట పౌండేషన్ కంకణాల జోసెఫ్, బిక్షపతి,శ్రేష్ట వాలంటీర్స్ లబ్ధిదారులు పాల్గొన్నారు.


కావలెను

నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
స్వామి చేయకుండా
ఉన్నది ఉన్నట్లుగా రాస్తూ
అనతికాలంలోనే
అశేష పాఠకాదరణ పొంది
నిఖార్సయిన జర్నలిజానికి ప్రతీక
స్వతంత్ర పాత్రికేయానికి చిరునామాగా
నిలిచిన వాస్తవం డిజిటల్ మీడియాకు
రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో
పాత్రికేయులు కావలెను

రిపోర్టర్లు
జిల్లా ప్రతినిధులు

కె.ఆర్
ప్రధాన
సంపాదకులు
9618616110


# పల్లె దవాఖానతో పల్లె ప్రజలకు ఎంతో మేలు

### సూరయ్యపల్లిలో పల్లె దవాఖాన ప్రారంభోత్సవంలో సర్పంచ్ ఆర్ల నాగరాజు



వాస్తవం : మంథని

పల్లె దవాఖాన తో పల్లె ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని సూరయ్యపల్లి సర్పంచ్ ఆర్ల నాగరాజు అన్నారు.శుక్రవారం మండలంలోని సూరయ్యపల్లి గ్రామం లో పల్లె దవాఖానను గ్రామ ఉప సర్పంచ్ అరెల్లి సుచిత-వరుణ్ తో కలిసి సర్పంచ్ ఆర్ల నాగరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పల్లె దవాఖాన ఏర్పాటు కు సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు ,పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుకు సర్పంచ్,ఉప సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం వార్డు సభ్యులతో పాటు పంచాయతీ కార్యదర్శి జైపాల్,ఎంఎల్ హెచ్ పీ శ్రావణి,ఏఎన్ ఎం శ్వేత,ఆశ వర్కర్లు,మాజీ సర్పంచ్ ఆకుల కిరణ్,పెద్దపల్లి సోషల్ మీడియా ఇంచార్జ్ అరెల్లి కిరణ్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు రేపాక శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు జంజర్ల మల్లేష్,కాంగ్రెస్ నాయకులు ఆర్ల లింగయ్య,ఆర్ల జ్ఞాని,జంజర్ల గట్టయ్య,జంజర్ల రాజు, తాటి సమ్మయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు చంద్రు, విజయ,ఎరుకల సురేష్,రావుల నాగేష్,సుదర్శన్,శివ కిషోర్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



వాస్తవం : దౌల్తాబాద్

రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై అరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన దౌల్తాబాద్ లో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగస్తులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, పెద్ద వాహనాలు నడిపే సమయంలో సీట్ బెల్ట్ పెట్టుకోవాలని అన్నారు. సెల్ఫోన్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని ప్రభుత్వ ఉద్యోగులందరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర రావు, ఇంచార్జ్ ఎంపీడీవో సయ్యద్ గఫూర్ ఖాద్రి, హెడ్ కానిస్టేబుల్ విక్రమ్, కానిస్టేబుళ్లు రాజు గౌడ్, నవీన్, షఫీ, దేవరాజ్ తోపాటు వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# మూగ జీవాలకు మానవత్వాన్ని చాటుకున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు



వాస్తవం : వేములవాడ

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు మహమ్మద్ రఫీక్ తన కూతురు సలీనా నాజ్, కుమారుడు సిన్నన్ ముబారిక్ తో కలిసి ద్విచక్ర వాహనంపై గంభీరావుపేట చౌరస్తాకు వెళ్లి వానరులకు పండ్లు, పుట్నాలు అందించారు. మూగజీవాలకు ఆహారం అందించేందుకు స్వయాన గంభీరావుపేట మండలంలోని ఎక్స్ రోడ్డు అటవీ ప్రాంతంలోని కోతలకు ఆహారం అందించి మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు మహమ్మద్ రఫీక్ మానవత్వాన్ని చాటారు.పిల్లలకు కూడా సేవాదృక్పదం గురించి తెలియాలనే ఉద్దేశ్యంతో పిల్లలను తీసుకుని వెళ్లడం జరిగిందని, అడవుల్లో వానరాలకు ఆహారం దొరక్కనే పట్టణంలో తిరుతున్నాయని, అలా కాకుండా మన వంతు బాధ్యతగా ఊరి బయట ఖాళీ ప్రదేశాల్లో పండ్ల మొక్కలు నాటినట్లైతే వానరమూకలు పట్టణాల్లోకి రావడం తగ్గే అవకాశం ఉందని మహమ్మద్ రఫీక్ సూచించారు.

# యువత క్రీడల్లో రాణించాలి



వాస్తవం: దౌల్తాబాద్

యువత క్రీడల్లో రాణించాలని సర్పంచ్ అందే రుక్మిణి రాజిరెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండలం కోనాపూర్ గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతతను కల్పిస్తాయని అన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, క్రీడల వల్ల గ్రామంలోని ఐక్యత భావం పెరుగుతుందని ప్రతి ఒక్కరు ఆటలు ఆడి తమ యొక్క ప్రతిభను నిరూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ గౌడ్, స్వామి, అనిల్ రెడ్డి, శ్రీకాంత్, రమేష్ గౌడ్, స్వామి గౌడ్, మహేష్ పాల్గొన్నారు.

# అవగాహన కార్యక్రమం నిర్వహించిన సీఐ ప్రభాకర్

వాస్తవం : జూబ్లీహిల్స్

పశ్చిమ మండల పరిధిలోని మధురానగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడ డివిజన్ శ్రీ కృష్ణ నగర్ లోని మస్జిద్-ఎ-ఇబ్రాహీమ్ వద్ద సైబర్ నేరాల అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు,మధురానగర్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీ హెచ్. ప్రభాకర్. ఈ సందర్భంగా సీఐ ప్రభాకర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ప్రజలకు సైబర్ నేరాల ప్రమాదాలు, ఆన్‌లైన్ మోసాల రకాలు, వాటి నుండి రక్షించుకునే మార్గాలపై అవగాహన కల్పించడం ,ప్రస్తుతం సాంకేతికతను వాడుకుని నేరస్థులు ఎలా సాధారణ ప్రజలను మోసం చేస్తున్నారో వంటి విషయాల గురించి అని తెలిపారు. సైబర్ నేరాల గురించిన వివరనలను ఉదాహరణలతో పూసగుచ్చినట్టు వివరించారు.ఉద్యోగ మోసాలు, మోసాలు, నకిలీ లోన్ యాప్‌లు, ఫిషింగ్ లింకులు, ఐడెంటిటీ దోపిడీ వంటి నేరాల గురించి వివరించి, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.అజ్ఞాత వ్యక్తులకు బ్యాంక్, వ్యక్తిగత వివరాలు చెప్పరాదు అని, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయరాదు, సోషల్ మీడియా, బ్యాంకింగ్ యాప్‌లలో బలమైన పాస్‌వర్డ్‌లు ఉపయోగించి, రెండు-స్థాయి భద్రత అమలు చేయాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద లావాదేవీ జరిగితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లో లేదా డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. సైబర్ క్రైమ్. గవర్నమెంట్. ఇన్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. మస్జిద్-ఎ-ఇబ్రాహీమ్ మేనేజ్‌మెంట్, మత పెద్దలు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి ఇచ్చిన సహకారానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయడంలో తమ వంతు కృషి చేసిన పోలీస్ సిబ్బందిని అభినందించారు.



# శుభాకాంక్షలు తెలిపిన పోగుల నవీన్ పటేల్



వాస్తవం : జూబ్లీహిల్స్

మకర సంక్రాంతి పండుగ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థిని మాగంటి సునీత గోపీనాథ్ ని మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి, మకర సంక్రాంతి,కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోగుల నవీన్ పటేల్. ఈ సందర్భంగా మాగంటి సునీత గోపినాథ్ సీనియర్ నాయకులు నవీన్ పోగులతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.డివిజన్ లోని ప్రజల స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటిని సంబంధిత అధికారులకు చేరవేస్తూ వాటిని అధికారులచే పరిష్కరింపజేసే విధంగా మీ ప్రతి అడుగు ఉండాలని అన్నారు.కష్టపడే నాయకులకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని నవీన్ పోగులతో అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రసాద్ చౌదరి, రామకృష్ణ, నందకిషోర్, శ్రవణ్ పాల్గొన్నారు.

# రక్తదానం చేద్దాం ప్రాణదాతలు అవుదాం

## చెన్నూర్ లయన్స్ క్లబ్ సభ్యులు

వాస్తవం : చెన్నూర్ ఆర్సి

చెన్నూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల వారి సౌజన్యంతో రక్తదాన శిబిరం..ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ సభ్యులు నిర్వహించడం జరిగింది. ఈరోజు ఎస్ఎస్ఆర్ ఏసీ ఫంక్షన్ హాల్ జగన్నాథ టెంపుల్ రోడ్డు దగ్గర చెన్నూర్ నిర్వహించిన రక్తదాన శిబిరంలో 35 మంది రక్త దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేశారని చెన్నూర్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ జాడి తిరుపతి తెలిపారు., ఇందులో భాగంగా సాయి అన్నపూర్ణ వృద్ధ ఆశ్రమ నిర్వహకులు డాక్టర్ సత్తయ్య గారు మరియు వారి బృందం అల్పాహారం అందించడం జరిగిందని లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ జాడి తిరుపతి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గౌరవనీయులు డాక్టర్ కుడుషా మేడం, డాక్టర్ శ్రీ ప్రేమ్ సాయి గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్పర్సన్ మోదం పురం వెంకటేశ్వర్ సెక్రటరీ సొడం శ్రీనివాస్, కోశాధికారి లయన్ నిమ్మల సాగర్., బ్లడ్ క్యాంప్ చైర్ పర్సన్ లయన్ కప్పు ప్రతాప్ సింగ్, బ్లడ్ క్యాంప్ కో చైర్ పర్సన్ లయన్ బెల్లంపల్లి నాగరాజు గౌడ్, లయన్ సొడం సంతోష్, లయన్ పల్లె సతీష్, లయన్ కట్ట కృష్ణమూర్తి, రావుల మధుకర్, కొమ్మెర నవీన్, లట్టి రాజాబాపు, మొర్ల మధుకర్, కొత్తూరు ప్రసాద్, పిల్లలమర్రి రాజబాబు, గన్ను పాండురంగం, శ్రీరాంబట్ల వినోద్,నిమ్మల విశాల సాగర్ రెడ్ క్రాస్ సొసైటీ బృందంతదితరులు పాల్గొనడం జరిగింది.




# అనారోగ్యంతో వీఆర్వో మృతి



వాస్తవం : హత్నూర

సంగారెడ్డి జిల్లాహత్నూర మండలం, గ్రామానికి చెందిన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వెల్దుర్తి మండలంలోని పనిచేసిన వీఆర్వో ఎమ్. సంజీవరావ్ గురువారం రాత్రి మృతి చెందారు.వీఆర్వో సంజీవరావ్ సొంత గ్రామం హత్నూర మండలంలోని కాసాల గ్రామం. అనారోగ్య కారణంగా క్షీణించడంతో హైదరాబాద్ లోని ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స పొందిన ఫలితం లేకపోవడం తో ఆయన గురువారం రాత్రి మృతి చెందారు.ఆయన ఉద్యోగరీత్యా సహసర ఉద్యోగులతో స్నేహ పూర్వకంగా,సౌమ్యుడుగా ఉండేవారని ఆయన అకాల మృతి తీరంలోటని ఆవేదన చెందారు.

# ధూప దీప నైవేద్య పథకంపై దుష్ప్రచారం మానుకోవాలి

**ధూప దీప నైవేద్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం వీరభద్రయ్య**

**లోకాః సమస్తా సుఖినో భవంతు అన్న వేదసూక్తిని ఆధారంగా చేసుకొని సంఘం ముందుకు వెళ్తుంది**

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

ధూప దీప నైవేద్య పథకం తో పాటు అర్చకుల పై పలువురు చేస్తున్న దుష్ప్రచారం మానుకోవాలని ధూప దీప నైవేద్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం వీరభద్రయ్య ఒక ప్రకటన లో తెలిపారు. కొందరు అర్చకులు పెద్దమనుషులుగా ప్రచారం చేసుకుంటూ వారి ఉద్యోగ ధర్మాన్ని విస్మరిస్తూ దేవాదాయ కార్యాలయం పై పెత్తనం చేయాలనుకుంటున్నారన్నారు నిరంతరం వారి పబ్బం గడుపుకోవడం కొరకు ధూప దీప నైవేద్య పథకం పై దుష్ప్రచారం చేయడం జరుగుతున్నదని అన్నారు. ప్రభుత్వం వారి ఆరోపణలు నిగ్గుతెల్చాలని సోషల్ అడిట్ కు ఆదేశించడాన్ని ధూప దీప నైవేద్య సంఘం స్వాగతిస్తున్నదని అన్నారు. ధూప దీప నైవేద్య అర్చక సంఘం పై అధ్యక్ష కార్యవర్గం పై అసత్య ఆరోపణలు చేసే వారిపై సంఘం అంతే దురుసుగా ప్రవర్తిస్తుందని హెచ్చరించారు. ధూప దీప నైవేద్య అర్చక సంఘం తెలంగాణ ప్రజలు పాలకులు బాగుండాలని ప్రభుత్వం ద్వారా అర్చక సంక్షేమం జరిగి అర్చక కుటుంబాలు బాగుండాలనే ఉద్దేశంతో కీ శే గంగు భాను మూర్తి ఆలోచనతో సంఘం ఆవిర్భవించిందని తెలిపారు. తెలంగాణ ప్రజల క్షేమం కొరకు ధూప దీప నైవేద్య అర్చకుల సహకారంతో ప్రతి సంవత్సరం సంఘం ద్వారా యజ్ఞ యాగాది క్రతువులు నిర్వహిస్తామని లోకాః సమస్తా సుఖినో భవంతు అన్న వేదసూక్తిని ఆధారంగా చేసుకొని సంఘం ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. కరోనా సమయంలో కూడా తెలంగాణ ప్రజాక్షేమం కోరి ప్రభుత్వానికి అండగా సీఎం సహాయ నిధి కి హితోధికంగా సహాయం చేసిన పెద్ద మనస్సు ధూప దీప నైవేద్య అర్చకులదని, గ్రామీణ ప్రాంతాలలో దేవాలయ వ్యవస్థ ను కాపాడటం కొరకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ డిడిఎన్ అర్చకులకు ఉద్యోగ భద్రత వేతన పెంపుదల చేస్తుందనే విశ్వాసం అర్చకులకు ఉన్నదని అన్నారు. డిడిఎన్ అర్చకులు ప్రభుత్వానికి అనుకూలంగా సమాజంలో మంచిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, సమాజం డిడియన్ అర్చకులకు సహకారంగా ఉండి గ్రామీణ ప్రాంతాల్లో అర్చక వ్యవస్థను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లోని ప్రాచీన ఆలయాల ద్వారా సనాతన హిందూ ధర్మాన్ని కాపాడుతున్న ధూప దీప నైవేద్య సంఘం అర్చకుల పై ఆరోపణలు ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు.



# వేములవాడ రాజన్న శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించిన రాష్ట్ర మంత్రి




వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ శ్రీ భీమేశ్వర స్వామిని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శుక్రవారం దర్శించుకున్నారు.శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మంత్రి సీతక్క ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి సీతక్క ఆలయానికి రాగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు, అధికారులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా కోడె మొక్కు చెల్లించుకొని, భీమేశ్వర స్వామి కి మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. గాయత్రి మాతను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు మంత్రికి స్వామి వారి ప్రసాదం అందజేసి, వేదోక్త ఆశీర్వచనం అందజేశారు. మంత్రి పర్యటనకు జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి,వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, ఆర్ డిఓ రాధా బాయి, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు .

# కొండగట్టు గౌడ నిత్యాన్నదానం సత్రం అభివృద్ధి కమిటీ ఏర్పాటు

వాస్తవం : కరీంనగర్

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని మల్యాల మండలం కొండగట్టు పుణ్య క్షేత్రం మెట్లదారి పక్కన సేవా దృక్పధంతో నడిపిస్తున్న గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ గౌండ్ల ఆడబిడ్డ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గౌడ నిత్యాన్నదానం సత్రం అభివృద్ధి కమిటీని ఏక గ్రీవంగా నియామకం చేసినట్లు ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్ శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ గౌరవ చైర్మన్ గా గంధమల్ల రాములు గౌడ్ టహైదరాబాద్ ఊ, వైస్ చైర్మన్ లుగా బుర్ర అంజయ్య గౌడ్ టకొండగట్టు ఊ,గొల్లపెల్లి చంద్రశేఖర్ గౌడ్ టజగిత్యాల ఊ,జనరల్ సెక్రటరీ గా మద్ది శ్రీనివాస్ గౌడ్ టగుండి ఊ, ట్రెజరర్ గా గొల్లపెల్లి వెంకట రమణ గౌడ్ టజగిత్యాల ఊ,అధికార ప్రతినిధి గా దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్ టసర్పంచ్ బూరుగుపల్లి ఊ, జాయింట్ సెక్రటరీలుగా కోల రాజేశం గౌడ్ టకొండగట్టు ఊబుర్ర జలందర్ గౌడ్ టచల్ గల్ ఊగొల్లపెల్లి సత్యం గౌడ్ టజగిత్యాల ఊఅబ్బూరి మల్లేశం గౌడ్ టచల్ గల్ ఊ,ప్రచార కార్యదర్శులుగా కోరెపు శ్రీకాంత్ గౌడ్ టనిజామాబాద్ ఊమాచెర్ల భాస్కర్ గౌడ్ టబూరుగుపల్లి ఊబుర్ర ప్రమోద్ గౌడ్ టచల్ గల్ ఊ, లీగల్ అడ్వైజర్లుగా ఆమిదాల కరుణాకర్ గౌడ్ టహైదరాబాద్ ఊదూలం తిరుపతి గౌడ్ టకరీంనగర్ ఊ,ముఖ్య సలహాదారులుగా కరబూజ శ్రీనివాస్ గౌడ్టమల్యాలఊ మర్రిపెల్లి నారాయణ గౌడ్ టఇటిక్యాలఊ ఉత్కం సాయిగౌడ్ టఇటిక్యాల ఊడాక్టర్ ఎస్ సురేష్ గౌడ్ టకరీంనగర్ ఊడాక్టర్ బుర్ర ప




శాంత్ కుమార్ గౌడ్ టజగిత్యాల ఊ,ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఏపూరి పర్శరాం గౌడ్ టసర్పంచ్ కల్లెడఊమూల శ్రీనివాస్ గౌడ్ టమండల గౌడ సంఘం అధ్యక్షులు బుగ్గారంఊ బాలగోని మల్లేశం గౌడ్ టకరీంనగర్ ఊతాళ్ళ రాజశేఖర్ గౌడ్ టమల్యాల ఊఉగ్రం మహేష్ గౌడ్ టమత్యంపేట ఊమంద సాగర్ గౌడ్ టమల్యాల ఊ దాసరి రాకేష్ గౌడ్ టగంగాధర ఊమంజ లక్ష్మి నారాయణ గౌడ్ టబూరుగుపల్లి ఊ పెరుమాండ్ల నారాయణ గౌడ్ టకరీంనగర్ ఊకరబూజ నర్సయ్య గౌడ్ టఅడ్వకేట్ జగిత్యాల ఊ అబ్బోరి రాజ నర్సయ్య గౌడ్ టమెట్ పల్లి ఊపలువురిని ఏకగ్రీవంగా నియామకం చేసినట్లు తెలియజేశారు. కొండగట్టు పుణ్యక్షేత్రానికి ఎంతో మంది గౌడ కులస్తులు దర్శనం కొరకు వస్తారని వారి ఆకలి తీర్చేందుకు గౌడ కులం బలోపేతానికి చిన్నాంగా గౌడ నిత్యాన్నదానం సత్రం ఏర్పాటు చేసి నిరంతరంగా అన్నదాన సేవలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గౌడ కులస్తుల కొరకు గౌడ కులబాంధవుల సహకారంతో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కమిటీ ట్రస్ట్ అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు.

# అరైవ్ -అలైవ్ ముఖ్య లక్ష్యమే సురక్షిత ప్రయాణం

### రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వ శాఖలతో సమన్వయం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి

రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ప్రజల వాహనదారుల ప్రాణాల రక్షణే ముఖ్య ఉద్దేశ్యం తో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మార్గదర్శకత్వంలో, డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్, విద్య, రోడ్డు రవాణా, ఆరోగ్య, ఆర్ అండ్ బి శాఖ, తదితర శాఖల అధికారులు, ఉద్యోగులకు రోడ్డు భద్రత నియమాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్, అడిషనల్ కలెక్టర్, పెద్దపల్లి డీసీపీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అరైవ్ – అలైవ్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమేనని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులతో సమన్వయం చేస్తున్నామని సీపీ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్




పరిధిలో ఏడాది 30 శాతం ప్రమాదాల నివారణ కోసం చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. అందులో భాగంగా మున్సిపల్, విద్య, ఆరోగ్య, రోడ్డు రవాణా, ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులతో కలిసి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగులు ట్రాఫిక్ పై అవగాహన కల్పించేలా చొరవ చూపాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సమన్వయము తో అవగాహన కల్పించడం జరుగుతుంది అని ఇందుకోసం ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు.ట్రాఫిక్ రూల్స్‌ను తప్పక పాటిస్తూ వాహనాలు నడపడం, సేఫ్ అండ్ డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులు అనుసరించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కార్ ఇతర ఫోర్ వీల్ నడిపే వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని స్పష్టం చేశారు.అలాగే ప్రతి వాహనదారుడి వద్ద డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ వంటి వాహన ధ్రువపత్రాలు తప్పనిసరిగా ఉండాలని, ఇవి చట్టపరంగానే కాకుండా ప్రమాద సమయంలో ఆర్థిక భద్రతను కూడా కల్పిస్తాయని సీపీ వివరించారు.ప్రభుత్వ ఉద్యోగులు ముందుగా రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని, వారి బాధ్యతాయుత ప్రవర్తనతో సమాజంలో మార్పు తీసుకురావచ్చని సీపీ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు.ప్రభుత్వ ఉద్యోగులకు సిపి హెల్మెట్ లను పంపిణీ చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు,ఎం ఇ ఓ మల్లేష్, సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ : డా. కృపా భాయ్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ సాగర్, రోడ్లు ఌ భవనాల శాఖ ఎస్ ఐ రమేష్, అనూష, ట్రాఫిక్ ఎస్ ఐ లు హరిశేఖర్, రామరాజు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



# కార్మిక కర్షక వ్యతిరేక చట్టాల రద్దు చేసే వరకు పోరాటం

## గజ్వేల్ లో జీపు జాత ను ప్రారంభించిన సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు కార్పొరేట్లకు సేవ చేస్తున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వం

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు చేసిందని వాటిని రద్దు చేసే వరకు పోరాడాలని ప్రజలకు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణ కేంద్రంలో కార్మిక కర్షక పోరుబాట జీపు జాతాను సిఐటియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ పెట్టుబడుదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లు చే



సిందని అన్నారు. కోడ్లతో పారిశ్రామిక యజమానులకు అనుకూలంగా మార్పు చేయడం జరిగిందన్నారు. కార్మిక సంక్షేమ చర్యలు తొలగించడం జరిగిందని, 12 గంటల పని, మహిళలు రాత్రిపూట పని చేసే విధంగా చట్టాలు తయారు చేశారని అన్నారు. వామపక్షాలు ఒత్తిడి చేసిన ఫలితంగా 2004లో ప్రారంభించిన ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబి జి రాంజీ పథకాన్ని తెచ్చారని ఈ పథకంలో అనేక రూపాల్లో పేదలకు ఉపాధిని దూరం చేసే విధంగా అడ్డంకులు పెట్టారని అన్నారు. దీనిలో పేద ప్రజలకు ఉపాధి లేకుండా పోతుందని, 200 రోజులకు పని దినాలు పెంచాలని, రోజు కూలి 600 రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నూతన విత్తన చట్టం ద్వారా నకిలీ విత్తనాలు తయారు చేయడానికి అవకాశం ఉందని, రైతులకు విత్తనాలతో గ్యారెంటీ లేకుండా పోతుందని అన్నారు కల్తీ విత్తనాలకు ఎవరు భరోసాని ప్రశ్నించారు. జనవరి 19 జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు, ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె కార్మిక సంఘాలు రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని కార్మికవర్గం రైతాంగం కలిసి రావాలని ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లయ్య, గోపాలస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శశిధర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకట్ మావో, సిఐటియు జిల్లా నాయకులు బండ్ల స్వామి, భాస్కర్, రవి, బాల లక్ష్మి, వేణుగోపాల్ రంగారెడ్డి కుమార్ యాదయ్య సాదక్ రాజు అభి తదితరులు పాల్గొన్నారు.

# తారు రోడ్ల రిపేర్లకు రూ.55 లక్షల 43 వేలు మంజూరు

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాల్లో తారు రోడ్ల ప్యాచ్‌వర్క్ రిపేర్లకు మొత్తం రూ. 55 లక్షల 43 వేల రూపాయలు మంజూరయ్యాయని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య శుక్రవారం తెలిపారు. ఈ మేరకు ఎల్లారెడ్డిపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గత వర్షాకాలంలో మండలంలోని 17 గ్రామాలకు సంబంధించిన తారు రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రోడ్ల మరమ్మతుల కోసం నిధులు మంజూరయ్యాయని తెలిపారు.మంజూరైన నిధుల వివరాలు:కిషన్‌దాస్‌పేట నుండి కోరుట్లపేట వరకు –రూ. 1,00,000కిషన్‌దాస్‌పేట నుండి శ్రీరామకోటి (కోరుట్లపేట) వరకు -- రూ. 3,50,000 నారాయణపూర్ నుండి రాగట్లపల్లి వరకు -- రూ. 3,10,000 వెంకటాపూర్ నుండి పోతిరెడ్డి పల్లె వరకు -- రూ. 6,00,000 పీడబ్ల్యూజీ రోడ్డు నుండి అక్కపల్లి వరకు -- రూ. 4,00,000 పోతిరెడ్డిపల్లె నుండి ధర్మారం వరకు -- రూ. 7,00,000 పీడబ్ల్యూజీ రోడ్డు నుండి దుమాల వరకు -- రూ. 2,00,000 పీడబ్ల్యూజీ రోడ్డు నుండి పదిర వరకు -- రూ. 1,50,000 పీడబ్ల్యూజీ రోడ్డు నుండి వయా పెద్దమ్మ వరకు -- రూ. 1,00,000 అక్కపల్లి నుండి శివంగాలపల్లె వరకు



-- రూ. 4,50,000 అక్కపల్లి నుండి తిమ్మాపూర్ వరకు -- రూ. 2,50,000 బాకూరుపల్లి నుండి సేవాలాల్ తండా వరకు -- రూ. 1,00,000 పీడబ్ల్యూజీ రోడ్డు నుండి బండలింగంపల్లి (వయా పెద్దమ్మ ఆలయం) వరకు -- రూ. 1,00,000 కోరుట్లపేట నుండి సింగారం వరకు -- రూ. 5,30,000 ఎల్లారెడ్డిపేట నుండి వయా కిషన్‌దాస్‌పేట వరకు -- రూ. 1,50,000 ఎల్లారెడ్డిపేట నుండి వయా పెట్రోల్ బంక్ మీదుగా కోరుట్లపేట వరకు -- రూ. 3,10,000 బండలింగంపల్లి నుండి నారాయణపూర్ (వయా మానేరు బ్రిడ్జి) వరకు -- రూ .7,40,000 ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్‌రెడ్డి, డైరెక్టర్ మెండె శ్రీనివాస్, నాయకులు శనిగరం బాలరాజు, గుర్రాల రాజిరెడ్డి, వంగ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను వాయిదా వేయండి



## టిఆర్ టిఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్

వాస్తవం : సిరిసిల్ల

ఈనెల జనవరి 26 జరిగే రిపబ్లిక్ డే ఉత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించే ఆటల పోటీలకు ఆటంకంగా ఉన్న జనవరి 23 24 తేదీలలో నిర్వహించే ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను వాయిదా వేయాలనిరాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి వినోద్ కి టి ఆర్ టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్నగారి నారాయణలు శుక్రవారం వినతిపత్రాన్ని సమర్పించారు. దీనికి జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్ సానుకూలంగా స్పందించి ఈవిషయాన్ని పై అధికారులకు సూచిస్తానన్నారు.ఈ సందర్భంగా బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ... రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులందరు ఎంతో ఉత్సాహంగా పాల్గొనే ఆటల పోటీలను దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ అధికారులు ప్రాథమిక ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఫిబ్రవరి మొదటి వారానికి వాయిదా వేయాలని కోరారు. జిల్లా విద్యాశాఖాధికారి వినోద్ కుమార్ కి డైరీ అందించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతుగంటి రమేష్, కొనరావుపేట మండల అధ్యక్షుడు గాజెంగి విష్ణు, తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు బూట్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఫోటో లుగల పతంగులు, క్యాలెండర్లు పంపిణీ చేసిన చిట్టిబాబు

వాస్తవం : అందోల్

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఫోటోలు గల పతంగులు క్యాలెండర్లను కాంగ్రెస్ నాయకు లు పంపిణీ చేశారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో ఆ వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు ఆధ్వర్యంలో మంత్రి ఫోటోలు గల క్యాలెండర్ లు పతంగులను వార్డులోని ఇల్లు ఇల్లు తిరుగుతూ తన అభిమానాన్ని చాటుకుంటూ పంపిణీ చేశారు. ప్రతి ఏడు మాదిరిగానే గిఫ్ట్ లను పంపిణీ చేసే ఆయన ఈ ఏడు కూడా వెరైటీగా మంత్రి ఫోటో అచ్చు వేయించిన పతంగులను క్యాలెండర్లను పంపించేశారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ మంత్రి దామోదర్ ఆధ్వర్యంలో నియోజకవర్గం లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో కోట్లాది రూపాయల సిసి రోడ్లు డ్రైనేజీ



పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇంకా రాబోయే మూడేళ్లలో ఆందో లును నందనవనం చేస్తామని ఆయన తెలిపారు. అలాగే మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో ఆ వార్డు కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల శ్రీనివాస్ తన వార్డులో గిఫ్టులు పతంగులు క్యాలెండర్ లను పంపిణీ చేశారు. ఇలా కాంగ్రెస్ నాయకులు మంత్రి దామోదర్ పై అభిమానాన్ని చాటుకొని తన వార్డు ప్రజలకు చేదోడు వాదోడుగా ఉండాలని ఉద్దేశంతో ఈ పంపిణీ చేశామని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు యువజన నాయకులు పాల్గొన్నారు..

# రుద్రంగిని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతాం

**అన్ని వసతులు కల్పిస్తాం**
**త్వరలో ఏటీసీ పనులు ప్రారంబిస్తాం**
**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**రుద్రంగిలో ఎం ఆర్ సీ భవనం ప్రారంభం**
**కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**
**హాజరైన జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



వాస్తవం : రుద్రంగి

రుద్రంగిని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు. రుద్రంగి మండల కేంద్రంలో సర్వ శిక్ష నిధులు రూ. 48. 60 లక్షల నిధులతో మండల రిసోర్స్ భవనం నిర్మించగా శుక్రవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంబించారు.అనంతరం గ్రామ పంచాయతీ భవనం ఆవరణలో 21 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...రుద్రంగిలో పలు ప్రభుత్వ కార్యాలయాల కోసం ఇంటిగ్రేటెడ్ భవనాన్ని త్వరలోనే నిర్మిస్తామని హామీ ఇచ్చారు. స్థానికుల కోరిక మేరకు క్రీడల కోసం మైదానం ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలోని యువత, విద్యార్థుల నైపుణ్య అభివృద్ధి, ఉపాధి పొందేందుకు శిక్షణ అందించే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కోసం రూ. 42 కోట్లు మంజూరు చేసిందని, టెండర్లు పూర్తి అయ్యాయని త్వరలోనే పనులు మొదలు పెడుతామని తెలిపారు. టాటా కంపెనీ సహకారం, బాగస్వామ్యంతో దీనిలో మొత్తం ఆరు కోర్సులు అందుబాటులోకి వస్తాయని వివరించారు. మార్క్ ఫెడ్ ఆద్వర్యంలో గోదాం నిర్మాణానికి స్థలం గుర్తిసున్నామని, దాని పనులు ప్రారంబిస్తామని చెప్పారు. వేములవాడ నియోజకవర్గంలో రుద్రంగి రెండో అతి పెద్ద గ్రామమని తెలిపారు. విశాలమైన రోడ్లు, మురుగు కాలువలు నిర్మిస్తున్నామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు నియోజకవర్గం అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తున్నారని తెలిపారు. కలికోట-సూరమ్మ ప్రాజెక్టు నిర్వాసితులకు త్వరలో పరిహారం పంపిణీ చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వ భూములను ప్రభుత్వ అభివృద్ధి పనులకు వినియోగిస్తామని, కబ్జాలో ఉన్న భూమి లేని అర్హులైన నిరుపేదల భూములు తీసుకోమని స్పష్టం చేశారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి నియోజకవర్గానికి త్వరలోనే సాగు నీటిని విడుదల చేయిస్తానని తెలిపారు. 132/33 సబ్ స్టేషన్ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని, విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తామని భరోసా ఇచ్చారు. 5 కోట్ల పై చిలుకు నిధులతో సీసీ రోడ్లు నిర్మాణం చేసినట్లు తెలిపారు. ఇందిర చౌక్ నుంచి కుక్కుల గండి వరకు రూ. 4 కోట్ల 57 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం, రుద్రంగి నుంచి దసరా నాయక్ తండా అప్రోచ్ సీసీ రోడ్డు హై లెవల్ బ్రిడ్జి 2 కోట్లు 50 లక్షలతో రోడ్డు నిధులు మంజూరు అయ్యాయని పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని వివరించారు. 50 ఏళ్లుగా రుద్రంగి గ్రామస్థులు ఎదురు చూస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి కి 1 కోటి 50 లక్షల రూపాయలు మంజూరు చేసి 30 పడుకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టామని తెలిపారు. రుద్రంగి నుండి రామకృష్ణ పూర్ పల్లెకు వెళ్ళాలంటే ఎన్నో కష్టాలు పడేవారని, తానూ గెలిచిన 6 నెలల్లో రూ.62 లక్షలతో కల్వర్టు నిర్మాణం పూర్తి చేశానని పేర్కొన్నారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ఇందిరా చౌక్ వరకు 1 కోటి 50 లక్షల రూపాయలతో రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టామని, రుద్రంగి గ్రామంలో ప్రధాన రహదారి పై ఇరువైపులా 2 కోట్లతో డ్రైనేజీ నిర్మాణం చేపట్టామని, నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం 2 కోట్ల 50 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని వెల్లడించారు. రైతులు అంగీకరిస్తే వారికి నష్ట పరిహారం చెల్లించి అచ్చయ్య కుంట లో ,నగరాం చెరువును నీటితో నింపుతామని స్పష్టం చేసారు.భవనంతో సమావేశాలకు ఉపయోగం.. .రుద్రంగిలో మండల రిసోర్స్ భవనం అందుబాటులోకి రావడంతో విద్యాభివృద్ధి సమావేశాలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. అలాగే ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లితండ్రుల సమావేశాలు నిర్వహించవచ్చని వివరించారు.వివిధ ప్రభుత్వ కార్యాలయ భవనాల కోసం ఇంటి గ్రేటేడ్ భవనాన్ని నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం అన్ని వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో రుద్రంగి గ్రామపంచాయతీ సర్పంచ్ గండి నారాయణ, ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చెలుకల తిరుపతి, వేములవాడ ఆర్ డి ఓ రాదాభాయి, డీఈఓ వినోద్ కుమార్, టీజీ ఈడబ్ల్యూ ఐడీసీఈఈ అశోక్ కుమార్, డీఈ సత్యనారాయణ, తహసిల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు వార్డులలో బోర్లు..మోటార్ల ప్రారంభం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో 5వ, 6వ వార్డులలో కొత్తగా వేసిన బోర్లకు మోటార్లు బిగించి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎస్కే సాబేరా బేగం, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని బోర్లు--మోటార్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నారాయణపూర్ గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయా వార్డుల ప్రజలు మురికి నీటి కాలువల నిర్మాణం చేయాలని కోరగా, తప్పకుండా చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే అవసరమైన కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణం కూడా చేపడతామని తెలిపారు.ఈ బోర్లు-మోటార్ల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేసిన సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు అవగాహన సదస్సు నిర్వహించిన రామకృష్ణాపూర్ ఎస్సై భూమేష్



వాస్తవం : రామకృష్ణాపూర్

ఎస్సై భూమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు భద్రతా సెల్ పోలీస్, ట్రాన్స్‌పోర్ట్ , హెల్త్ విభాగాల పిలుపు మేరకు ...2026 రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని మొత్తం 10 రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా..మొదటిరోజు గ్రామ స్థాయి సమావేశాలు:రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మామిడిగట్టు గ్రామం, ఆదిల్‌పేట్ గ్రామం, పొన్నారం గ్రామాలలో గ్రామస్థాయిలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం జరిగింది. రెండవ రోజు ప్రభుత్వ శాఖల అవగాహన కార్యక్రమం: రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా ఏరియా హాస్పిటల్, రామకృష్ణాపూర్ సిబ్బందితో పాటు క్యాథన్‌పల్లి మున్సిపాలిటీ సిబ్బందికి రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రజల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని సూచించారు.అలాగే హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం తాగి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.ఈ...2026 కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించి, ప్రజలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరేలా చేయడమే ముఖ్య ఉద్దేశ్యమని రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై భూమేష్ తెలిపారు.

## గృహా జ్యోతి పత్రాల పంపిణీ



వాస్తవం : చందుర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల్లో భాగంగా అందిస్తున్న ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కి సంబందించిన పత్రాలను చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో శుక్రవారం లబ్దిదారు లకు అందచేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచా యతీ సర్పంచ్ దూది మనీషా- శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎరెడ్డి ప్రవీణ్ రెడ్డి, వార్డు సభ్యులు దారం రాజభూపాల్ రెడ్డి, మెరుపుల నిరోషా- శ్రీనివాస్ నా యిని హారిక -బాపురెడ్డి ,గుర్రం లావణ్య -మధు గౌడ్, ధర్మపురి శ్రీనివాస్, సెస్ లైన్ మెన్ శంకర్, గ్రామ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, లబ్దిదారులు, పాల్గొన్నారు.

## శారీరకంగా ఎదుగుదలకు వ్యాయామం, ఆటలు ఎంతో ముఖ్యం



### వార్డ్ మెంబర్ బాణాల శ్రీకాంత్

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టిటిఎస్ అంతర్గాం గ్రామంలో రామాలయం టెంపుల్ వద్ద ఉన్నటువంటి ఫుట్ బా ల్ గ్రౌండ్లో పిల్లలు పెద్దలు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మానసిక ఒత్తిళ్లకు గురికాకుండా, శరీరాకంగా ఎదుగుదలకు ఎదగడానికి మత్తు పదార్థాలకు చెడు అలవాటులకు దూరంగా ఉండాలనే ఉద్దేశంతో వార్డు నెంబర్ బాణాల శ్రీకాంత్ పిల్లలకు ఫుట్ బాల్ గ్రౌండ్ వద్ద పిల్లలను ప్రోత్సాహించడానికి నెట్టు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్, ఉప సర్పంచ్ ఉష కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంబోతు రవి నాయక్, ఉప సర్పంచ్ ఉష, వార్డ్ మెంబర్ బాణాల శ్రీకాంత్,ఆలకుంట రాజేశం, వార్డులో ఉన్నటువంటి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చీర్లవంచ గ్రామ సర్పంచ్ ఆక్వా హబ్ సందర్శన



వాస్తవం : తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామంలో మిడ్ మానేర్ ప్రాజెక్టు పరిధిలో గత ప్రభుత్వంలో సిరిసిల్ల ప్రాంతంలో ముంపుకు గురైన నిర్వాసితుల కోసం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఆక్వా హబ్ను చీర్లవంచ గ్రామ సర్పంచ్ వేల్పుల రేణుకా రాజు సందర్శించారు.ఈ సందర్భంగా ఆక్వా హబ్లో పని చేస్తున్న చీర్లవంచ నిర్వాసితులను కలసి వారి ఉపాధి, వేతనాలు, పని పరిస్థితులపై చర్చించారు. ప్రస్తుతం అక్కడ పనిచేస్తున్న కార్మికులు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా రోజుకు కేవలం రూ.500 మాత్రమే వేతనం చెల్లిస్తున్నారని, దానిని పెంచాలని వారు కోరగా అనంతరం మేనేజ్మెంట్ తో 800 రూపాయలు వేతనం ఇచ్చేలా మాట్లాడారు.అలాగే భవిష్యత్తులో కూడా చీర్లవంచ గ్రామానికి, మిడ్ మానేర్ ముంపుకు గురైన గ్రామాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఉపాధి కల్పించాలని ఆక్వా హబ్ మేనేజ్మెంట్ను సర్పంచ్ కోరారు కార్మికుల సమస్యలను మేనేజ్మెంట్ దృష్టికి తీసుకెళ్లి, త్వరలోనే అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తామని సర్పంచ్ వేల్పుల రేణుకా రాజు హామీ ఇచ్చారు.చీర్లవంచ నిర్వాసితులకు న్యాయం చేయడం తమ బాధ్యత అని, వారి ఉపాధి భద్రతకు నిరంతరం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. సర్పంచ్తో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాసాల గ్రామంలో గ్రామీణ క్రీడోత్సవాలు

### ఫిజికల్ డైరెక్టర్ బోట్ల నర్సింలు స్మారక వాలీబాల్ కబడ్డీ టోర్నమెంట్

### యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు





వాస్తవం : హత్నూర

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని సంక్రాంతి పండుగ సందర్భంగా కాసాల గ్రామంలో ఫిజికల్ డైరెక్టర్ బోట్ల నర్సింలు స్మారక అర్థం తాలూకా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకులు తెలిపారు. 16,01,26, నుండి ప్రారంభం కావున ఈ క్రీడా పోటీల్లో తాలూకా స్థాయి నలుమూల నుండి పలు గ్రామాలకు చెందిన ఈ పోటీల్లో జట్లు పాల్గొంటున్నాయి. ఈ వాలీబాల్ 14 టీమ్స్ లో గెలుపొందిన టీమ్స్ లో గెలుపొందిన వారు కాసాల విన్నర్ వాలీబాల్ రన్నర్ టీం పిల్లుట్ల గెలుపొందారు. మొదటి బహుమతి పదివేల రూపాయలు రెండవ బహుమతి గాను ఐదువేల రూపాయలు మూడవ బహుమతి మూడువేల రూపాయలుగా నగదు బహుమతి ఇస్తున్నట్లు స్పోర్ట్స్ క్లబ్ నిర్వహకులు తెలిపారు. కబడ్డీ టీమ్స్12 మొత్తం విన్నర్ బిసిడి బుల్లెట్ డి టీం రన్నర్ టీం బుల్లెట్,ఎ, గెలుపొందారు. టగ్ ఆఫర్ టీమ్స్ 2010 బ్యాచ్ విన్నర్ రన్నర్ జై భీమ్ టీం ఫిజికల్ డైరెక్టర్ బొట్ల నర్సింలు జ్ఞాపకార్థంతో టోర్నమెంట్ స్పోర్ట్స్ క్లబ్ ద్వారా నిర్వాహకులు నిర్మించమన్నారు స్పోర్ట్స్ క్లబ్ మేనేజ్మెంట్ మాట్లాడుతూ...... యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని క్రీడలు దేహదారుడ్డానికి మానసిక శరీర మనో ధైర్యాన్ని పెంచేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అదేవిధంగా క్రీడాకారుని ఆత్మవిశ్వాసం పెంపొదుతుందని అన్నారు. గ్రామస్థాయి నుంచి తాలూకా స్థాయి నుంచి జిల్లా స్థాయి కి ఎదగడానికి ఈ క్రీడల్ని వేదికగా చేసుకోవాలని క్రీడాకారులకు సూచించారు క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా సేకరించాలని తెలిపారు దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. ప్రతి సంవత్సరం ఎప్పటిలాగే సంక్రాంతి క్రీడలు ఎల్లప్పుడూ తెలియజేశారు ఆట పోటీల్లో ఎం పైర్దే తుంది నిర్ణయం అన్ని నిర్వహకులు తెలిపారు. ఒక జట్టులో పాల్గొన క్రీడాకారులు మరో జట్టులో పాల్గొనడం రాదని అన్నారు. ఏ గ్రామం నుంచి వచ్చే క్రీడాకారులు అదే టీం లో ఆడవలసిందిగా కోరారు. ఫైనల్ మ్యాచ్ నుండి రొటేషన్ పద్ధతిని అనుచరిన పద్ధతిని తెలిపారు. వివిధ గ్రామాల నుండి వచ్చే క్రీడాకారులకు మధ్యాహ్నం భోజనం వసతి కల్పించబడుతుందని ఈ క్రీడలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాసాల గ్రామ నందు నిర్వహిస్తున్నట్లు స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ సీనియర్ చైర్మన్ గంగాధర్, సీనియర్ క్రీడాకారుడు, అందోల్ రాములు, అడ్వకేట్ పి,రఘువీరరెడ్డి, జి,రవీందర్ రెడ్డి, ఎ,రాజేందర్, ఎ,రమేష్, వి,సతీష్ రెడ్డి, సిహెచ్ భాస్కర్, కరుణాకర్ రెడ్డి, సిహెచ్ సుధాకర్, యాదగిరి,తొంట రాజు,సభ్యులు గ్రామ పెద్దలు సర్పంచ్ వెంకటేష్ ఉప సర్పంచ్ కిష్టయ్య వార్డు సభ్యులు కృష్ణ గౌడ్, సులోచన సుభాష్, పాముల, అనిత,భాస్కర్, సాగర్, సభ్యులు హత్నూర మండలం ఎస్సై శ్రీధర్ రెడ్డి,సిబ్బందిలు, ఏ,వి,ఆర్, ఫౌండేషన్ చైర్మన్ శరత్ చంద్ర గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

### వాడవాడలో ముగ్గుల పోటీలు



వాస్తవం : అందోల్

అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ జోగిపేట పట్టణంలో టిఆర్ఎస్ నాయకులతో కలిసి పండగను ఘనంగా జరుపుకున్నారు. టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు వాడ వాడలో నిర్వహించారు 12వ వార్డులో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పట్లూర్ శివ శేఖర్ ,శోబా నారాయణ గౌడ్, ఉమా శంకర్, ఇమ్రాన్ ఖాన్ అర్ఫత్ మోహియొద్దిన్ వెంకటరమణ లు ఆయా వార్డుల్లో నిర్వహించిన ముగ్గుల పోటి విజేతలకు బహుమతులు క్రాంతి కిరణ్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే మూడో వార్డులో ఆ వార్డు నాయకులు జిన్నా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పతం గుల పంపిణీ చేశారు.ఆయన చురుకుగా వార్డుల్లో తిరుగుతూ రంగవల్లులు తిలకించారు .పతంగులను ఎగురవేసి యూత్ లో జోష్ నింపారు.ఈ సందర్భంగా క్రాంతి కిరణ్ మాట్లాడుతూ అందోలు జోగిపేట మున్సిపల్ నియోజకవర్గం ప్రజలందరికి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక మన పండుగలు ఎంతో ఓర్పు తో నేర్పుగా ముగ్గులు వేసిన మహిళలు అందరికి అభినందనలు తెలిపారు.కెసిఅర్ పదేళ్ల పాలనలో ప్రజలు అందరు సుభిక్షంగా ఉన్నారన్నారు . ఈ రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రాణి కాంగ్రెస్ వారు ఇచ్చిన హామీలు అమలు చేయడం లో విఫలం అయి నారని ప్రజలకు అండగ టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.రాబోయే కాలంలో కెసిఅర్ పాలన వస్తుంది అని ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తాం అని అన్నారు.ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు జైపాల్ రెడ్డి అర్చనయ్య డి బి నాగభూషణం చాపల వెంకటేశం, సార శ్రీధర్, నాగరత్నం గౌడ్, బిర్ల శంకర్, ప్రదీప్ గౌడ్, జిన్నావిజయ్ కుమార్, సాయి కుమార్, అశోక్, గాజుల రవి, రఫిక్, పల్లె వెంకట రమణ, శంకర్ రావు, మాబుద్ ఖాన్, అలిషఖాన్, మాజీద్ పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలను పాటిస్తేనే ప్రాణరక్షణ

## మర్రిగడ్డలో చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ అవగాహన



వాస్తవం : చందుర్తి

ప్రతి ఒక్కరు రహదారి భద్రత నియమాలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, ప్రాణాల కంటే ఏదీ ముఖ్యం కాదని చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ పేర్కొన్నారు. అరైవ్ అలైవ్ క్యాంపెయిన్‌లో భాగంగా చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో శుక్రవారం గ్రామస్తులకు, వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ.. వాహనదారులు రోడ్డుపై వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉంటు డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులను పాటించాలని సూచించారు. ఎదుటివారు పొరపాటు చేసినా, మన అప్రమత్తత మనల్ని ప్రమాదాల నుండి కాపాడుతుందని వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, ఇది ప్రమాద సమయంలో ప్రాణరక్షణ కవచంల నిలుస్తుందని తెలిపారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం నేరమని, దానివల్ల కలిగే తీవ్ర పరిణామాల వల్ల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని హెచ్చరించారు. అతివేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటివి ప్రాణాలకు ముప్పు కలిగిస్తాయని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను బాధ్యతగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూది మనీషా- శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామాల్లో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల్లో మార్పు వస్తుందని ఎస్ఐ రమేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, యువత, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన



వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో ఎస్ ఐ కె ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. అరైవ్....అలైవ్ థీమ్ సూచనల మేరకు రోడ్డు భద్రతపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలను ఇవ్వరాదని, రోడ్డుమీద వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తతతో వ్యవహరించాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రముఖులు, యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. శారి రకంగా ఎదుగుదలకు వ్యాయామం, ఆటలు ఎంతో ముఖ్యం

# మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సమితి (డెమోక్రటిక్) పోటీకి సిద్ధం

## సిలివేరి ఇంద్ర గౌడ్



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సమితి (డెమోక్రటిక్) పార్టీ పోటీ చేయడానికి సిద్ధంగా ఉందని గజ్వేల్ నియోజకవర్గం తెలంగాణ రక్షణ సమితి (డెమోక్రటిక్) ఇంచార్జ్ సిలివేరి ఇంద్ర గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సమితి (డెమోక్రటిక్) పార్టీ అన్ని వార్డులలో పోటీ చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ఎవరు అయితే ఎన్నికల్లో పోటీ చేయాలి అనుకున్న వాళ్లకు మా పార్టీ నుండి బి పామ్ ఏ పామ్ ఇవ్వడానికి సిద్ధం గా వుంది అన్నారు. టి ఆర్ ఎస్ (డి) పార్టీ నుంచి పోటీ చేసే వారికి మేము పార్టీ కార్యకర్తలు రాష్ట్ర కమిటీ అందరు కూడా పార్టీ తరుపున ఎంత మంది పోటీ చేసిన అహర్నిశలు కష్టపడి గెలిపించుకుంటాము అని అయన అన్నారు. పార్టీ యొక్క సింబల్ టెలిఫోన్ గుర్తు అని తెలిపారు. ఆశావహులు ఎవరయితే వున్నా రో మమ్మల్ని సంప్రదిస్తే టికెట్ ఇస్తాము అన్నారు. పార్టీ ప్రజల గుండెల్లో నిలిచి పోయిన పార్టీ టి ఆర్ ఎస్ (డి) పార్టీ అని తెలిపారు. పార్టీలో జిల్లా, పట్టణ, మండల, వార్డు కమిటీలు కొత్తగా వేస్తున్నాం ఆసక్తి వున్నవాళ్లు వారిని సంప్రదించాలని కోరారు.

# పోలీసులను ఆశ్రయించిన అనసూయ



**హైదరాబాద్, జనవరి16 :**

ప్రముఖ నటి, టీవీ యాంకర్ అనసూయ భరద్వాజ్ సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించడం సినీ, సోషల్ మీడియా వర్గాల్లో సంచలనంగా మారింది. సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న ట్రోలింగ్, వ్యక్తిత్వ హననం, అభ్యంతరకర పోస్టులు చేస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు. తన పరువుకు భంగం కలిగించేలా ప్రవర్తిస్తున్నారంటూ ఆమె ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసులు నమోదు చేశారు. గతేడాది డిసెంబర్ 23వ తేదీ నుంచి తనపై ఆన్‌లైన్ వేధింపులు పెరిగాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిందితుల పేర్లతో పాటు సోషల్ మీడియా లింకులు ఫిర్యాదుతో జత చేశారు అనసూయ. సోషల్ మీడియాలో తనపై క్యాంపెయిన్ తరహాలో దాడి జరిగిందని చెప్పుకొచ్చారు. ఓ ఇంటర్వ్యూలో తన అభిప్రాయం చెప్పిన తర్వాతే ఈ వేధింపులు మొదలయ్యాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అశ్లీల వ్యాఖ్యలు, లైంగిక దూషణలు, బెదిరింపులు జరిగాయని ఫిర్యాదులో వెల్లడించారు. క్రిమినల్ డెఫమేషన్, వ్యక్తిగత వేధింపులు, ఏఐ ఫోర్జరీ వంటి నేరాలు జరిగాయని ఫిర్యాదు చేశారు. అనసూయ ఫిర్యాదుతో మొత్తం 42 మందిపై కేసు నమోదైంది. కొందరు వ్యక్తులు, కంటెంట్ క్రియేటర్లు, సోషల్ మీడియా ఖాతాదారులపై సైబర్ క్రైమ్ పోలీసులు కేసులు నమోదు చేశారు. సీనియర్ నటి కరాటే కల్యాణి, ప్రముఖ రేడియో జాకీ శేఖర్ బాషా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్స్ బొజ్జ సంధ్యారెడ్డి, ప్రియాచౌదరి గోగినేని, పావని, రజిని, నటి విజయలక్ష్మి, ఒక ప్రముఖ ఛానల్ యాంకర్ రోహిత్, మరికొందరు యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులు, యాంకర్లు ఉన్నారు. వీరు వివిధ సోషల్ మీడియాల వేదికగా విమర్శలు చేశారని అనసూయ ఫిర్యాదు చేశారు.

### ఈనెల 18న....

# శ్రీ పద్మావతి అలివేలు మంగ సహిత వేంకటేశ్వర స్వామి కల్యాణం

## స్వామి వారి కళ్యాణానికి రూ 11,116 అందజేత యువతరం యూత్ నాయకులు

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

సిద్దిపేట జిల్లా సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో ఈనెల 18న మాఘ అమావాస్య జాతర సందర్భంగా గ్రామంలో ఉన్న యువతరం యూత్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి అలివేలు మంగ సహిత వేంకటేశ్వర స్వామి కళ్యాణానికి రూ 11,116 అందజేశారు. ఈ సందర్భంగా యువతరం యూత్ నాయకులు మాట్లాడుతూ... ప్రతియేటా మాఘ అమావాస్య జాతరను నిర్వహిస్తున్నట్టే ఈనెల 18న కూడా మన గ్రామంలో మాఘ అమావాస్య జాతరను శ్రీ పద్మావతి అలివేలు మంగ సహిత వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి చక్రపాణిని కోరారు. ఇంతకు ముందు జాతరను స్వామివారి కల్యాణాన్ని గ్రామ ప్రజల సహకారంతో ఎంతో ఘనంగా నిర్వహించుకునే వారిమని తెలిపారు. ఇప్పుడు కూడా గ్రామంలోని పెద్దలు యువకులు యూత్ సంఘాలు కుల సంఘా లు గ్రామంలో ఉన్న వివిధ పార్టీల నాయకులు మాఘ అమావాస్య జాతర, శ్రీ పద్మావతి అలివేలు మంగ సహిత వేంకటేశ్వర స్వామి కళ్యాణానికి ఎవరికి తోచిన సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. స్వామివారి కల్యాణానికి ఇంత పెద్ద సహాయం అందించిన యువతరం యూత్ సంఘం నాయకులను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో యువతరం యూత్ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరం

## సర్పంచ్ ఉప సర్పంచ్

వాస్తవం : హత్నూర

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం రెడ్డిఖానాపూర్ గ్రామంలో ఉన్నటువంటి యువత క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో క్రికెట్,వాలీబాల్,కబడ్డీ నిర్వహించారు. గ్రామంలో క్రీడా స్ఫూర్తి నింపాలనే ఉద్దేశంతో నిర్వహించడం జరిగిందని తెలిపారు. క్రీడలు ఆడటం వలన శారీరక దృఢత్వన్ని మరియు మానసికంగా ధైర్యాన్ని ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి అన్నారు. ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి క్రీడల ను ప్రోత్సహించి గెలిచిన క్రీడాకారులకు గిఫ్ట్ లు అందచేశారు.ఇందులో సర్పంచ్ జైపాల్ ఉపసర్పంచ్ మహేష్ హత్నూర ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు ఈ ఆటల్లో గెలుపొందిన వాళ్లందరికీ బహుమతులు అందజేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ఆడటం వల్ల శారీరక దృఢత్వాన్ని ,మానసికంగా ధైర్యాన్ని ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి అన్నారు. ఇందులో చంద్రయ్య, గోపాల్, శివరాజ్ "రెడ్డిఖానాపూర్ సేవా సమితి" మరియు వార్డ్ మెంబర్స్ నర్సింలు, శ్రీకాంత్,రవీందర్,సదానంద్,వెంటేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి గ్రామపంచాయతీలో 2600 గృహజ్యోతి దరఖాస్తుల పంపిణీ

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ప్రతి ఇంటికి లి200 యూనిట్ల ఉచిత విద్యుత్ (గృహజ్యోతి పథకం)లికు సంబంధించిన 2600 దరఖాస్తు పత్రాలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, ఉప సర్పంచ్‌తో పాటు గ్రామ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్ల శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి, మైనార్టీ అధ్యక్షుడు ఎస్.కే. సాయి



బాయి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మర్రి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.అదనంగా గుర్రాల రాజు రెడ్డి, మర్రి వెంకట్ రెడ్డి, అంజి రెడ్డి, మద్దివెణ్ణి లక్ష్మణ్, గుర్రాల సత్తి రెడ్డి, పందిల సుధాకర్ గౌడ్, ముద్ర కుల సాయి ప్రేమ్, ముంచే కైలాష్ రెడ్డి ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ అభివృద్ధికి నిధులు



### భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా అభివృద్ధి
### అన్ని వర్గాల సంక్షేమానికి నిధులు
### మహిళా సంఘాలకు భవనాలు నిర్మిస్తాం
### వేములవాడ మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలి

వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ వద్ద జంక్షన్ అభివృద్ధి పనులను రూ. కోటితో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. జిల్లా మహిళా భవనానికి ఐదు కోట్లతో నిర్మిస్తామని, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ లను కైవసం చేసుకోవాలని మంత్ర సీతక్క పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# మున్సిపల్ పీఠంపై ఆశవాహుల గురి కుదిరేనా..?

### గత రిజర్వేషన్లు మారేనా..? కొనసాగేనా..?
### పార్టీ ఫిరాయింపు కౌన్సిలర్ లు మళ్ళీ పోటీకి వచ్చేనా..?

వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత రెండోసారి జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో ఈసారి మున్సిపాలిటీ పై జెండా ఎగరేసేదెవరోనన్న చర్చ జరుగుతున్నది. పోయినసారి ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ అధికారంలో ఉండగా, మున్సిపల్ తొలి చైర్మన్ పదవిని దక్కించుకోవడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ హోరాహోరీగా తలపడ్డాయి. మున్సిపాలిటీలో 15 వార్డులు ఉండగా బీఆర్ఎస్ 11, కాంగ్రెస్ 4 వార్డుల్లో విజయం సాధించారు. చైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకోగా 5వ వార్డు కౌన్సిలర్ పోతరాజు రజిని చైర్పర్సన్ గా పదవి చేపట్టారు. 4, 6, 7, 8, 9, 13, 14,15 వార్డుల కౌన్సిలర్ లు బి ఆర్ ఎస్ పార్టీ బి ఫామ్ తో గెలిచి కొంతకాలం పదవులు, అధికారం అనుభవించి దళిత బంధు పథకంలో లబ్దిదారుల నుండి కమిషన్లు వసూల్ చేసి అవినీతి ఆరోపణలు ఎదుర్కొని వాటిని కప్పిపుచ్చుకునేందుకు 2023 లో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రాగానే, మారిన రాజకీయ పరిణామాలతో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఆనాటి చైర్పర్సన్ రజిని వ్యవహారశైలి నచ్చక ఈ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులతో చేతులు కలిపి తిరుగుబాటు బావుటా ఎగరేశారు. దీంతో అంతా కలిసి చైర్పర్సన్ పై అవిశ్వాసం తీర్మానం పెట్టడం తో మరో ఏ






డాది పదవీకాలం ఉండగానే రజిని తన పదవికి రాజీనామా చేశారు. దీంతో 8వ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్ శాగంటి అనసూయ ను చైర్పర్సన్ గా ఎన్నుకున్నారు. దీంతో ఐదేళ్ల పదవీకాలాన్ని అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ పంచుకున్నట్టయ్యింది. ఒకే టర్మ్ లో చైర్మన్ పదవి కోసం రెండుసార్లు ఎన్నిక జరగగా ఎస్సి సామాజికవర్గం నాయకులే చైర్మన్ పదవిని అనుభవించారన్నది వాస్తవం. నాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన రిజర్వేషన్లు ఉంటాయా.. మారతాయా..? అన్న సందిగ్ధం ఆశవాహుల్లో ఉత్కంఠ కు దారితీస్తుంది. ఓ వైపు మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన రిజర్వేషన్లను పదేళ్ల కొనసాగించాలని భావించగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీ రిజర్వేషన్లపై క్లారిటీ ఇవ్వలేదు. దీంతో అవే రిజర్వేషన్లు ఉంటాయా లేక మారతాయా అన్న సందిగ్ధం నెలకొంది. రిజర్వేషన్లపై రాజకీయ నాయకుల్లో జోరుగా చర్చ జరుగుతోంది. ఈ ఐదేళ్లలో జనాభా పెరడంతో పాటు ఓటర్లు కూడా పెరిగారు. తిరుమలగిరి మున్సిపాలిటీలో 15 వార్డులు ఉన్నాయి. 15455 మంది ఓటర్లు ఉన్నారు. అందులో మహిళలు 7817, పురుషులు 7638 మంది ఉన్నారు. గత ఎన్నికలతో పోల్చితే ఎస్సీ, బీసీ ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. గత ఎన్నికల్లో 1వ వార్డు ఎస్టీ జనరల్, 2వ వార్డు జనరల్ పురుష, 3వ వార్డు జనరల్ పురుష, 4వ వార్డు బి సి జనరల్, 5వ వార్డు ఎస్సి మహిళ, 6వ వార్డు బి సి మహిళ, 7వ వార్డు జనరల్ మహిళ, 8వ వార్డు జనరల్ మహిళ, 9వ వార్డు బీసీ మహిళ, 10వ వార్డు బి సి పురుష, 11వ వార్డు బి సి పురుష, 12వ వార్డు జనరల్, 13 వ వార్డు ఎస్సి మహిళ, 14 వ వార్డు జనరల్ మహిళ, 15 వ వార్డు బి సి జనరల్ గా రిజర్వ్ అయ్యాయి. ప్రస్తుతం జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో అవే రిజర్వేషన్లతో జరుగుతాయా లేక మారతాయా అన్న ప్రశ్న తలెత్తగా రాజకీయవర్గాల్లో రిజర్వేషన్లు మారతాయన్న అంచనాకు వచ్చి ఏ వార్డు ఏ రిజర్వేషన్ వస్తుందన్న లెక్కలు వేస్తున్నారు విశ్లేషకులు. ఎన్నికల్లో పోటీ చేసే ఆశావహుల్లో మాత్రం రిజర్వేషన్లు తమకు అనుకూలిస్తాయా లేదా అన్న ఉత్కంఠ నెలకొంది. బీసీ, జనరల్ అభ్యర్థులకు చైర్మన్ రిజర్వేషన్ అనుకూలించేనా..? వేచి చూడాల్సిందే.తుంగతుర్తి నియోజకవర్గంలో తిరుమలగిరి, మోత్కూరు మున్సిపాలిటీలు ఉండగా గత ఎన్నికల్లో తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ స్థానం ఎస్సీలకు రిజర్వ్ కావడంతో ఈసారి బీసీలకు లేదా జనరల్ గా రిజర్వ్ అయ్యే అవకాశముందంటున్నారు. ఏదేమైనా రిజర్వేషన్ల ప్రకటనపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఉత్తర్వులు వస్తేగాని ఎటు తేల్చలేమన్నది వాస్తవం.

# పేదల ఉపాధి కొల్లగొట్టే కుట్రలో భాగమే మోడీ విధానాలు

**కార్పొరేట్ దోపిడికి వ్యతిరేకంగా ఉధృత ఉద్యమాలు**
**పాత కార్మిక చట్టాలను, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి**
**రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో-నిరసన**

వాస్తవం : మేడిపల్లి

పేద మధ్యతరగతి ప్రజల ఉపాధిని కొల్లగొట్టి దేశ సంపదను కార్పొరేట్ పెట్టుబడుదారి శక్తులకు కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక విధానాలను రూపొందిస్తుందని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) రాష్ట్ర నాయకు లు వి తుకారం నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానాలను మానకపోతే ఉద్యమాలు ఉధృతం అవుతాయని కేంద్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. శుక్రవారం సంయు



క్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) దేశవ్యాప్త పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు కూలీ వ్యతిరేక విధానాలను చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రేటర్ హైదరాబాద్ మున్సి కార్పొరేషన్ వద్ద ప్లే కార్డులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ముడి మార్టిన్ అధ్యక్షత వహించగా. వి తుకారాం నాయక్ మాట్లాడుతూకేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎన్నో పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి శ్రామికుల హక్కులను కాలరాస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన విద్యుత్తు విత్తన చట్టాల పేరుతో ప్రైవేటు కంపెనీలకు దాసోహం అయిందని ఈ క్రమంలో రైతులకు తీవ్రమైన హాని కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చి ఆచరణలో విదేశీ పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ దేశ సంపదను కట్టబెడుతూ నియంతృత్వ విధానాలకు చట్టాలకు పాల్పడుతున్నదని ఈ విధానాలను మానుకోకపోతే బిజెపి మోడీ ప్రభుత్వం తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని నూతన విత్తన చట్టాన్ని సవరించాలని కేంద్ర విద్యుత్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని పాత 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘ రాష్ట్రనాయకులు వి తుకారం నాయక్. ముడి మార్టిన్. వామపక్ష నాయకులు సిపిఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్, కె విటల్, ఎస్ కుమార్ ,మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## పుట్టినరోజు వేడుకలలో బేతపూడి ప్రేమ్ కుమార్, వారి టీం



వాస్తవం : జూబ్లీహిల్స్

సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం పటాన్చెరు నియోజకవర్గం జిహెచ్ఎంసిలో నూతనంగా కలిసిన తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్, ప్రజలందరికీ అండగా,అన్నగా ఉండే కొల్లూరి భరత్ పుట్టినరోజు సందర్భంగా రెండు పడగల సముదాయం ఫేస్ 1 ( డబల్ బెడ్ రూమ్ గా పిలవబడే) వాసి, సోషల్ వర్కర్ బేతపూడి ప్రేమ్ కుమార్ , వారి టీం తో కలిసి శుక్రవారం వారి క్యాంప్ కార్యాలయం లో కొల్లూరి భరత్ ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేతపూడి ప్రేమ్ కుమార్ టీం సభ్యులు వెంకటేష్, లక్ష్మీకాంత్, నంది కంటి సంతోష్, రాజు, ప్రశాంత్, సంతోష్ పాల్గొని కొల్లూరి భరత్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొందూరు భరత్ మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేకత తెలుపుతున్నాను అని అన్నారు.


కావలెను

నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
స్వామి చేయకుండా
ఉన్నది ఉన్నట్లుగా రాస్తూ
అనతికాలంలోనే
అశేష పాఠకాదరణ పొంది
నిఖార్సయిన జర్నలిజానికి ప్రతీక
స్వతంత్ర పాత్రికేయానికి చిరునామాగా
నిలిచిన వాస్తవం డిజిటల్ మీడియాకు
రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో
పాత్రికేయులు కావలెను

రిపోర్టర్లు
జిల్లా ప్రతినిధులు

కె.ఆర్
ప్రధాన సంపాదకులు
9618616110


# ఇందిరమ్మ గృహం స్లాబ్ ప్రారంభించిన గ్రామ సర్పంచ్ గద్దల విమల రాజయ్య

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా బ్రాహ్మణపల్లి గ్రామవాసి చెవుల జయసుధ -కైలాస్ వారి గృహానికి స్లాపు వేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గద్దల విమల -రాజయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సొంతింటి కల లో భాగంగా ఇందిరమ్మ ఇండ్లను ఇండ్లు లేని నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో పెట్టినటువంటి గొప్ప కార్యాన్ని మా గ్రామం లోని ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగానే బ్రాహ్మణపల్లి గ్రామవాసి



చెవుల జయసుధ -కైలాస్ వారి ఇందిరమ్మ ఇల్లు స్లాప్ ను ప్రారంభించడం జరిగిందని గ్రామ సర్పంచ్ గద్దల విమల -రాజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోలా రమేష్, బోడకుంట వెంకటస్వామి, మల్లేష్, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మురిసిన వంగర..పులకించిన భక్తజనం

**- వంగరలో భక్తిప్రపత్తుల 'రథ' చక్రం**
**-శతాబ్ది వేడుకగా వీరభద్ర యాత్ర**
**- పీవీ ప్రభాకర్ రావు నేతృత్వంలో వైభవంగా ఉత్సవం**

వాస్తవం : వంగర

ఆధ్యాత్మికతకు అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే వంగర వీరభద్ర స్వామి రథ యాత్ర బుధవారం జనసంద్రాన్ని తలపించింది.భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు పూర్వీకుల కాలం నుండి వస్తున్న ఈ సంప్రదాయం, భక్తికి వారసత్వానికి వారధిగా నిలిచింది. పీవీ కుమారుడు పీవీ ప్రభాకర్ రావు, పీవీ శరత్ బాబు, పీవీ మదన్ మోహన్, తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు తనుగుల జితేందర్ రావు తదితర కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ యాత్ర అత్యంత వైభవంగాసాగింది. ఈ రథయాత్ర కేవలం ఒక వేడుక కాదు, మా కుటుంబానికి దైవానికి ఉన్న



అనుబంధం. మా నాయనమ్మ రత్నమ్మ పురుష సంతానం కోసం వీరభద్ర స్వామికి మొక్కుకుని, నాన్న (పీవీ నరసింహారావు) దత్తత తీసుకోవడం వల్లే ఈ వంశం నేడు ఇలా ఉందనేది మా ప్రగాఢ విశ్వాసం. ఆ కృతజ్ఞతతోనే 1925 ప్రాంతంలో ప్రారంభమైన ఈ సంప్రదాయాన్ని నాన్న తన చివరి శ్వాస వరకు గౌరవించారు.ఆయన దేశ ప్రధానిగా ఉన్నా సరే, వంగర రథయాత్ర విశేషాలను అడిగి తెలుసుకునేవారు. ఇప్పుడు ఆ పవిత్ర బాధ్యతను మోసే అవకాశం మాకు దక్కడం పూర్వజన్మ సుకృతం అని పీవీ ప్రభాకర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 2,000 మంది భక్తులు పాల్గొన్నారు. పీవీ గ్లోబల్ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో స్థానిక ప్రముఖులు మొండయ్య, వెంకట్ రెడ్డి, సతీష్ రెడ్డి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.వందేళ్ల నాటి ఈ చరిత్రను నేటి తరం యువతకు పరిచయం చేస్తూ, వంగర గ్రామ ఐక్యతను చాటిచెప్పడమే ఈ రథయాత్ర ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

## భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా

# ఆలయాల అభివృద్ధి

●సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ, పర్యవేక్షణతో నిధులు ●వేములవాడలో రాజన్న ఆలయ విస్తరణ ● మేడారంలో సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణం ●మంత్రి సీతక్క ●భీమేశ్వర ఆలయంలో పూజలు, కోడె మొక్కు చెల్లింపు






**వాస్తవం : వేములవాడ**

భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధి, విస్తరణ పనులను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేయిస్తుందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మంత్రి సీతక్క శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే పుష్పగుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు, అధికారులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా కోడె మొక్కు చెల్లించుకొని, భీమేశ్వర స్వామి వారికి మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. గాయత్రి మాతను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు మంత్రికి స్వామి వారి ప్రసాదం అందజేసి, వేదోక్త ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అత్యంత భక్తుల రద్దీ ఉండే ఆలయాల అభివృద్ధి, విస్తరణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వివరించారు. రూ. 150 కోట్లతో రాజన్న ఆలయ విస్తరణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. భక్తులకు మెరుగైన వసతులు, దర్శన భాగ్యం త్వరలోనే అందుబాటులోకి రానున్నదని తెలిపారు. అలాగే మేడారంలో సమ్మక్క సారలమ్మ జాతర గద్దెల పునర్నిర్మాణం, అభివృద్ధి పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని తెలిపారు. ఆదివాసి పూజారులు, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా గద్దెల పునర్నిర్మాణం, వివిధ అభివృద్ధి పనులు వందల ఏండ్ల పాటు నిలిచిపోయేలా.. రెండు వందల కోట్ల రూపాయలకు పైగా మంజూరు చేసి.. రానున్న తరాలకు చరిత్ర తెలిసేలా పనులు సీఎం రేవంత్ రెడ్డి చేయించారని వివరించారు. ఈ నెల 18వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు మేడారం రానున్నారని, అక్కడే కేబినెట్ సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఈ నెల 19వ తేదీన మేడారం జాతర పనులను సీఎం, మంత్రులు ప్రారంభిస్తారని వెల్లడించారు. మేడారం జాతరకు ముందు రాజన్న ఆలయాన్ని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని, అందులో భాగంగానే తాను ఇక్కడికి వచ్చానని వివరించారు. మేడారం జాతరకు అన్ని పార్టీల ఎమ్మెల్యేలకు స్వాగతం పలికామని, భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి తల్లులను దర్శించుకోవాలని కోరారు.

**రూ.150 కోట్లతో రాజన్న ఆలయ విస్తరణ..**

రూ. 150 కోట్ల నిధులతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులకు ప్రజా ప్రభుత్వంలోని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో శ్రీకారం చుట్టారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రాజన్న భక్తులకు వేగంగా స్వామి వారి దర్శనం, మెరుగైన వసతులు కల్పించేలా పనులు సాగుతున్నాయని వివరించారు. ఈ ప్రాంతంపై ప్రత్యేక ఆసక్తి, చొరవతోనే సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. మేడారంలో కూడా అభివృద్ధి పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని తెలిపారు. మేడారంలో మొక్కలు చెల్లించుకునే ముందు వేములవాడకు రావడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు. ప్రజా ప్రభుత్వంలో ఆలయాల నిర్మాణం, విస్తరణ పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, ఏ ఎస్పీ రుత్విక్ సాయి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు ఏర్పాట్లు

●ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు

●రాగగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**వాస్తవం : గోదావరిఖని**

గోదావరిఖని సమ్మక్క- సారాలమ్మ జాతర ఏర్పాట్ల పనులను శుక్రవారం అర్జీ 1 జియం లలిత్ కుమార్‌తో కలసి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అనంతరం సంక్రాంతి పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కైట్ ఎగిరేసి పండుగ సందడిలో పాల్గొన్నారు. అనంతరం నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## జైపూర్ బీసీ జేఏసీ ఆఫీసుకు కుర్చీలు అందజేసిన సతీష్ గౌడ్

**జైపూర్ : వాస్తవం**

జైపూర్ మండలంలోని బీసీ జేఏసీ ఆఫీసులో కుర్చీలు లేవని తెలియడంతో మండల తెలుగుదేశం పార్టీ జైపూర్ మండల్ అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్ ఆఫీసుకు కుర్చీలు డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని బీసీలం అందరం పార్టీలక తీతంగా మన హక్కులు మనం సాధించుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు మార్త మారుతి వేముల రవిగౌడ్ కల్కి రమేష్ ఆకుల తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



### అమెరికా నుంచి

# ఫీచర్డ్ ఆర్టిస్ట్‌గా ఆహ్వానం

**దేశం నుంచి ఒకే ఒక్కడు**



**వాస్తవం:రామగిరి**

ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ ఎస్ ఆర్ కృష్ణకు అమెరికా నుంచి ఫీచర్డ్ ఆర్టిస్ట్‌గా ఆహ్వానం లభించింది. ప్రతి సంవత్సరం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఫ్లోరిడా నగరంలో ఫిబ్రవరి 21,22 తేదిల్లో జరిగే లేక్ వర్త్ బీచ్ స్ట్రీట్ పెయింటింగ్ ఫెస్టివల్లో దేశం తరఫున కృష్ణ ఒక్కరే పాల్గొననున్నారు. నిర్వాహకులు తనను ఫీచర్డ్ ఆర్టిస్ట్ గుర్తించి, ఆహ్వానించినందుకు, దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం వచ్చినందుకు కృష్ణ గర్వంగా ఉందని తెలిపారు. మన దేశంలో త్రీడి ఆర్ట్ ని నేర్పించే ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయని కృష్ణ తెలిపారు.

రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు
రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాహిత్య వ్యాసాలతోపాటు ఇతర వార్తల కవరేజీ సమాచారాన్ని పంపడానికి
ఆహ్వానం
8074124190
9618616110







మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy

# యువకులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి

**సిటిజన్ క్లబ్ అధ్యక్షుడు రాంరెడ్డి**

**వాస్తవం : జగదేవపూర్**




యువకులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించుకోవాలని సిటిజన్ క్లబ్ అధ్యక్షుడు రాంరెడ్డి, గ్రామ సర్పంచ్ రజిత పిలుపునిచ్చారు. జగదేవపూర్ మండలంలోని తిగుల్ గ్రామంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా సిటిజన్ క్లబ్, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామస్థాయి వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తలుచుకుంటే సాధ్యం కానిది అంటూ లేదని చదువులతోపాటు క్రీడలపై దృష్టి సారించాలన్నారు. సెల్ ఫోన్ వినియోగం మూలంగా అమూల్యమైన సమయం వృథా అవుతుందని యువత గ్రహించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం మూలంగానే తొంబై శాతం రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నారని ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపొద్దని, హెల్మెట్ ధరించాలని ఆయన కోరారు. బంగారు భవిష్యత్తు కోసం యువత ప్రణాళికబద్దంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పండుగ ఉన్నప్పటికీ పెద్ద ఎత్తున హాజరై పోటీలను విజయవంతం చేసిన యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. వాలీబాల్ ప్రథమ విజేతకు రూ :2000, ద్వితీయ స్థానం జట్టుకు రూ: 2000 నగదు, కబడ్డీ ప్రథమ స్థానం పొందిన జట్టుకురూ. 2000 నగదు బహుమతి ద్వితీయ స్థానం పొందిన జట్టుకు వెయ్యి రూపాయలు, క్రికెట్ పోటీలో ప్రథమ స్థానానికి రూ. 2500 ద్వితీయ స్థానానికి రూ. 1500 నగదు బహుమతితోపాటు మెమోంట్లను అందించారు. అనంతరం హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో ప్రతిభ చాటిన మహిళలకు బహుమతులను అందించారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి వైస్ మాజీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, సిటిజెన్ క్లబ్ సభ్యులు మల్లికార్జున్ రెడ్డి, బాల్ రెడ్డి, శంకర్, శ్రీనివాస్ రెడ్డి, బిక్షపతి, రాజిరెడ్డి, వెంకట్ గౌడ్, రాధాకృష్ణ, కృష్ణమూర్తి, దయానందరెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లయ్య,వార్డు సభ్యులు వివిధ పార్టీల నాయకులు, స్పోర్ట్స్ క్లబ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి
# ఆర్థిక సహాయం



**వలిగొండ :వాస్తవం:** మండల పరిధిలో దాసిరెడ్డి గూడెం గ్రామంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కొమ్ము నరసింహ మృతి చెందగా వారి కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ కొమురెల్లి సరిత సంజీవరెడ్డి 100 కేజీల బియ్యం గ్రామ శాఖ ఆధ్వర్యంలో 14 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రాపోలు గోపి గ్రామ శాఖ అధ్యక్షుడు దంతూర్ నరేష్ కుమార్ వార్డు మెంబర్ కునపురి శ్రీశైలం అప్పిడి వెంకట్రెడ్డి, నారీ సత్తయ్య, వీరస్వామి, మల్లారెడ్డి, రామకృష్ణ, సాయి కిరణ్, నరేష్, శీను, దుర్గాప్రసాద్, రాజేంద్రప్రసాద్, శంకరాచారి, నరేష్ స్వామి, రాజ్ ,మణికంఠ, అశోక్, శంకరయ్య, బాలయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఫోటోలుగల పతంగులు, క్యాలెండర్లు పంపిణీ చేసిన చిట్టిబాబు

**వాస్తవం : అందోల్**



రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఫోటోలు గల పతంగులు క్యాలెండర్లను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో ఆ వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు ఆధ్వర్యంలో మంత్రి ఫోటోలు గల క్యాలెండర్‌లు పతంగులను వార్డులోని ఇల్లు ఇల్లు తిరుగుతూ తన అభిమానాన్ని చాటుకుంటూ పంపిణీ చేశారు. ప్రతి ఏడు మాదిరిగానే గిఫ్టలను పంపిణీ చేసే ఆయన ఈ ఏడు కూడా వెరైటీగా మంత్రి ఫోటో అచ్చు వేయించిన పతంగులను క్యాలెండర్లను పంపించేశారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ మంత్రి దామోదర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో కోట్లాది రూపాయల సిసి రోడ్లు డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇంకా రాబోయే మూడేళ్లలో ఆందోలును నందనవనం చేస్తామని ఆయన తెలిపారు.అలాగే మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో ఆవార్డు కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల శ్రీనివాస్ తన వార్డులో గిఫ్టులు పతంగులు క్యాలెండర్‌లను పంపిణీ చేశారు. ఇలా కాంగ్రెస్ నాయకులు మంత్రి దామోదర్ పై అభిమానాన్ని చాటుకొని తన వార్డు ప్రజలకు చేదోడు వాదోడుగా ఉండాలని ఉద్దేశంతో ఈ పంపిణీ చేశామని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు
# శంకుస్థాపన చేసిన మంత్రి వివేక్



**వాస్తవం: చెన్నూరు ఆర్ సి**

మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని జిల్లాలోని గొప్ప నియోజకవర్గంగా పేరు వచ్చే విధంగా, సుందరంగా సస్యశ్యామలంగా, అభివృద్ధి నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలపడం జరిగింది. దీనిలో భాగంగానే నియోజకవర్గంలో పర్యటించి క్యాతనపల్లి మున్సిపాలిటీలో 45 కోట్ల రూపాయల టి యూ ఐ ఎఫ్ డి సి, సి ఎస్ ఆర్ నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన,క్యాతన పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1,2,7,8,9,12,13,14,17 వార్డులలో రోడ్లు,డ్రైనేజీ నిర్మాణ పనులను మంత్రి వివేక్ వెంకటస్వామి,కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి శంకుస్థాపన చేసి ప్రారంభించడం జరిగిందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్ బస్ స్టాప్ వద్ద బస్సులు ఆపాలి

**ఆర్టీసిడీఎంకు వినతి పత్రం**

**వాస్తవం:చెన్నూర్ ఆర్సి**



మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం రాంపూర్ గ్రామం బస్ స్టాప్ వద్ద ఆర్టీసీ బస్సులు ఆపకపోవడంతో గ్రామ ప్రజలు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ సర్పంచ్ మానుమాండ్ల రమేష్, ఉప సర్పంచ్ సంతోష్, టి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి మారిశెట్టి విద్యాసాగర్ నాయకులు పిల్లి సమయ్య, పడాల శ్రీనివాస్ లు మంచిర్యాల ఆర్టీసీ.డీఎంకు వినతి పత్రం సమర్పించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అని ఒకవైపు చెబుతూనే, మరోవైపు రాంపూర్ బస్ స్టాప్ వద్ద బస్సులు ఆపకపోవడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులు ఆగకపోవడంతో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రయాణికుల సంఖ్య ఉన్నప్పటికీ ఆర్డినరి బస్సులు సరిపడా నడపకపోవడం, ఆర్డినరి బస్సులను ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చి తమ బస్ స్టాప్‌ను దాట వేయడం వల్ల సమస్య మరింత తీవ్ర మైందని పేర్కొన్నారు. గతంలో ఎన్నిసార్లు వినతులు, ఆందోళనలు చేసినా అధికారులు స్పందించలేదని వాపోయారు.ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి రాంపూర్ బస్ స్టాప్ వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులను కూడా ఆపాలని స్పష్టమైన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహిళలతో కలిసి జాతీయ రహదారిపై భారీ ఆందోళన చేపడతామన్నారు.

విలేకర్లు కావలెను

సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠాకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను

వివరాలకు..
9618616110
8074124190

వాస్తవం డెయిలీ.ఇన్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక